

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 101 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 09, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# భవన నిర్మాణాల్లో.. భలే గిరాకీ !



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ నిర్మాణాల్లో మున్సిపల్ శాఖ అందవేసిన చేయిగా మారిపోయిందని డాక్టర్ బరిగెల తీవ్రంగా విమర్శించారు. పేరొకడిది ఊరకొడిదంటూ అంతా పైసలు సంపాదన కోసమే అన్నట్టుగా మున్సిపల్ వ్యవస్థను వక్రమార్గంలో వ్యాపారానికి వాడుకుంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నప్పటికిని "టీఎస్" బి" పాస్" ఆధారంగా ఆన్లైన్ భవన నిర్మాణ అనుమతులను నేటికీ కొనసాగిస్తుండడం ఆశ్చర్యంగా ఉందన్నారు. తెలంగాణ స్టేట్ కాస్త టీజీగా(తెలంగాణగా) మారిపోయినప్పటికీ అన్ని ప్రభుత్వ శాఖలలో టీజీని వేషరతుగా కొనసాగిస్తున్నప్పటికీ టిఎస్ బిపాస్ ఆన్లైన్ బాగోతాన్ని మాత్రం మార్చలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రధాన నగరాలలో నూతన మాస్టర్ ప్లాన్ ముసాయిదా బిల్లుకు అంగీకారం తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని పక్కనపెట్టి పట్టింపు లేని చర్యలతో ముందుకు సాగుతుందన్నారు. ప్రధాన నగరాలన్ని కబ్జానిర్మానాలతో నిండిపోతుంటే మాస్టర్ ప్లాన్స్ దేనికోసమంటూ అడిగారు. సామాన్య ప్రజలు మున్సిపల్ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నప్పటికీ ఏ ఒక్కరికి సరియైన న్యాయం జరగడం లేదంటూ తీవ్రమైన ఆవేదన వ్యక్తపరిచారు. అధికారులు సమావేశాలంటూ తప్పించుకు తిరుగుతున్నారే తప్ప సామాన్యులకు సమాధానం చెప్పలేకపోతున్నారన్నారు. పైగా అక్రమ నిర్మాణాల కోసం కోర్టు కేసులలో పెండింగ్లో ఉన్న భూములకు కూడా అనుమతులు మంజూరు చేస్తూ ఆన్లైన్ దరఖాస్తులంటూ చూడ చక్కని జవాబులు ఇస్తున్నారన్నారు. హైదరాబాదు లాంటి ప్రాంతం రాత్రి వేళల్లో జిగేల్ మనే సుందరీకరణతో మెరుస్తుందని ఆనందపడుతున్నామే తప్ప లోలోపల జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోలేకపోతున్నామన్నారు. కొన్ని వేల సంఖ్యలో ప్రధాన నగరాల వారీగా అక్రమ నిర్మాణాలు పెరిగిపోతుంటే పట్టించుకోవాల్సిన అధికారులు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండడం పట్ల ప్రజలు తీవ్రమైన ఆక్రోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. నాయకుల కనుసందల్లో నడుస్తున్న కబ్జానిర్మానాలను ఏ స్థాయి వ్యక్తులు అడ్డుకోలేకపోతున్నారన్నారు. ప్రతి మున్సిపల్ శాఖలో ఉన్నతాధికారులే కబ్జాలను ప్రోత్సహిస్తుంటే సామాన్యులకు న్యాయం ఎలా జరుగుతుందన్నారు. నియోజకవర్గాల

- మిగతా 2లో..

అధికారులే దగ్గరుండి అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్నారు

రాష్ట్రపాలన రాజనీతిని ప్రశ్నార్ధకంగా మారుస్తున్న మున్సిపల్ శాఖ

అక్రమ నిర్మాణాల్లో అక్రమ పైసల వసూల్ దందా

మొద్దు నిద్రలో నాయకులు అక్రమ నిర్మాణాల్లో కబ్జాదారులు

పేదల ఉసురు పోసుకుంటున్న పట్టింపులేకుండా ప్రవర్తిస్తున్నారు

హైదరాబాద్ సుందరీకరణకు దేశంలోనే పేరువస్తుంది

డాక్టర్ బరిగెల శివ



5

## నేటి నుంచి పోరాటం

# ఉధృతం

మాదిగ రిజర్వేషన్ అమలు లేకుండా గ్రూప్-1ఫలితాలు విడుదల చేస్తే ఎస్సి అభ్యర్థులు మరోసారి నష్టపోతారు

జి.ఓ 29 ద్వారా ఇప్పటికీ ఎస్సి అభ్యర్థులు నష్టపోయారు, ఎస్సి వర్గీకరణ అమలు చేయకుండా రిజల్ట్స్ ఇస్తే మరొకసారి ఎస్సీ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారు

కేవలం నిరోద్యోగులతోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిందని మర్చిపోవద్దు

తెలంగాణలో ఎస్సీ కులంలో ఉన్న మాదిగ,ఇతర ఉపకులాలకు న్యాయం చేయాలని దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతుంది

సుప్రీంకోర్టు వర్గీకరణ అమలు చేయాలని తీర్పు ఇచ్చింది

మంద కృష్ణ మాదిగ పిలుపు






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## మధ్యంతర ఫలితాలు

# ఎవరిమేలు కోసం

2

విస్తృతమైన పోరాటాల మధ్య గ్రూప్ వన్ ఫలితాలు విడుదల

జనాభా లెక్కల చట్టబద్ధత పూర్తి కావస్తున్న వేళ మరో గందరగోళం

సీఎం మాటిచ్చాడు అధికారులు మాట తప్పుతున్నారు

ఎస్సీ వర్గీకరణ అమలు చట్టబద్ధత రూపించబడ్డాకే ఫలితాలు విడుదల చేయాలి

ఉద్యోగ నియామకాల్లో ఊహించిన విధంగా నష్టపోయింది ఎస్సీ మాదిగలే

కాస్తంత ఓపిక చేయండి కాలానుకూలంగా న్యాయంచేయండి

డాక్టర్ బరిగెల శివ

## మహిళలకు ఇచ్చే గౌరవమే మహిళా దినోత్సవం

2

మహిళాభివృద్ధిని ఏ శక్తి అడ్డుకోలేదు..

భావి తరాల భవిష్యత్తు నిర్మాణంలో మహిళా పాత్ర అత్యంత గొప్పది

దేశవ్యాప్తంగా మహిళల శక్తి పెరుగుతుంది

సమానత్వానికి ప్రతిరూపం మహిళా శక్తి

మహిళలను గౌరవించాలి మానవత్వాన్ని చాటుకోవాలి

వి శోభ విశ్రాంత ఆచార్యురాలు





## మహిళా సంఘాలకు రైస్ మిల్లులు....

# గోదాములు

గురుకులాలకు మహిళా సంఘాల నుంచి పౌష్టికాహారం సరఫరా

కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా మహిళా సంఘాలను తీర్చిదిద్దుతాం..

మహిళా సంఘాల బలోపేతంతోనే 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

ఇందిరమ్మ శక్తి.. ఎన్టీఆర్ యుక్తిని స్ఫూర్తిగా తీసుకుంటా...

పంట ఎండినా.. ప్రమాదాలు జరిగినా పైశాచిక ఆనందం పొందుతున్న బీఆర్ఎస్ నేతలు

ఇందిరా మహిళా శక్తి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఇందిరా మహిళా శక్తి పాలసీ ఆవిష్కరణ

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## సంపాదకీయం

# పార్లమెంటులో రచ్చ కానున్న డీ లిమిటేషన్ !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతా మంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు రాజకయీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనీ జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ది ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.

## హోలీరోజే తొలి చంద్రగ్రహణం

**భారత్‌పై ప్రభావం లేదంటున్న పండితులు**

**తిరుమల,మార్చి8(జై భీమ్ న్యూస్):**

ఈ ఏడాది తొలి చందగ్రహణం హోలీ రోజు ఏర్పడుతుంది. జ్యోతిష్యం ప్రకారం ఈ గ్రహణం ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదని జ్యోతిష్యులు అంటున్నారు.. 2025లో తొలిసారి మార్చి14న హోలీ పండుగ రోజే సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ చందగ్రహణం అనేది ఉదయం 9 గంటల 27 నిమిషాలకు ప్రారంభమై, ఉదయం 11 గంటల 56 నిమిషాలకు సంపూర్ణ చందగ్రహణం ఏర్పడుతుంది. మధ్యాహ్నం 3:29 వరకు ఈ గ్రహణం ఉంటుంది. అయితే చాలా మందిలో హోలీ పండుగ రోజే చందగ్రహణం ఏర్పడుతుండటంతో పండగ జరుపుకోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, భారత దేశంపై ఈ చందగ్రహణ ప్రభావం ఉండదంటున్నారు పండితులు. గ్రహణం పగటి సమయంలో ఏర్పడుతుండటంతో, దీని ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదంటున్నారు. ఇది ఎక్కువగా ఉత్తర అమెరికా, పశ్చిమ ఆఫ్రికాలో కనిపిస్తుంది. కనుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్చి 13న హోలికా దహనం, మార్చి 14న హోలీ పండుగను జరుపుకోవచ్చని సూచిస్తున్నారు. అంతే కాకుండా గ్రహణం ప్రభావం మన దేశంపై ఉండకపోవడం వలన మేషం నుంచి మీన రాశి వరకు ఏ రాశి వారైనా సరే.. వారిపై ఎలాంటి ప్రభావం ఉండని కొందరు పండితులు చెబుతున్నారు.

# భవన నిర్మాణాల్లో భలే గిరాకీ

మొదటి పేజీ తరువాయి

వారీగా జరుగుతున్న అక్రమ నిర్మాణాల పట్ల రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ శాఖలు సిద్ధపరచిన నివేదికలను ప్రభుత్వ వెబ్సైట్లలో పొందుపరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నీతికి ప్రజల వ్యతిరేకతను కూడబెట్టేది మున్సిపల్ శాఖ అధికారులు కాదా అంటూ తీవ్రంగా మందలించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో,మునిసిపల్ కార్యాలయాల్లో,రెవెన్యూ కార్యాలయాల్లో,అక్రమ నిర్మాణాలు, పోలీస్ స్టేషన్లో వివిధ సమూహాలుగా ఏర్పడి అక్రమ కబ్జాల కోసం పైసల వసూల్ దందాకు పాల్పడుతూ వాటాల వారీగా సొమ్మును పోగుచేసుకుని అధికార యంత్రాంగం పంచుకుంటున్నారని రాష్ట్ర ప్రజలు లబోదిబోమంటూ మొత్తుకుంటున్నారన్నారు. కొన్ని ప్రధానగర ప్రాంతాలలోనైతే సామాన్య ప్రజల వినతి పత్రాలను తీసుకోవడం లేదని హెచ్చరించారు.అన్ని మున్సిపల్ శాఖలలో తీసుకోబడుతున్న గ్రీవెన్స్ వినతి పత్రాలకు కనీసం మర్యాద ఇవ్వకుండా చర్యలు చేపట్టకుండా అధికారులు వాటన్నిటిని చెత్తబుట్టలో పడవేస్తున్నట్లుగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ప్రజలు కట్టే పన్నులతో జీతాలు దొబ్బుతున్న అధికారులు ప్రజల కోసం పనిచేయకుండా కబ్జాదారుల కోసం నాయకుల కోసం ఉన్నతాధికారుల మెప్పుకోసం గ్రూపు సమూహంగా ఏర్పడి అక్రమ నిర్మాణాల వ్యాపారాల్లో ఆరితీరిన డబ్బులు సంపాదిస్తూ ప్రభుత్వ పేరును పతనం చేస్తున్నరన్నారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన ఎంతమందికి ఉందో లేదో పసిగడ్డ లేకపోతున్నామన్నారు. ఏ వ్యవస్థ చూసిన సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తుందే తప్ప ఎక్కడ న్యాయం జరగడం లేదన్నారు. నాయకులు, మంత్రులు ప్రెస్మీట్లకే పరిమితమై వ్యక్తిగత ప్రచారాలు చేసుకుంటున్నారే తప్ప ప్రభుత్వ పరువును నిలబెట్టలేకపోతున్నారన్నారు. ఉన్నత అధికారులనైతే మందలీయ వషపడడం లేదని పేర్కొన్నారు.ప్రజలను కలవడానికి నిర్మొహమాటంగా విరక్తిని ప్రదర్శిస్తున్న అధికారులను ఏమనాలని అడిగారు. ప్రతి శాఖలో సీనియర్ అధికారులను జిల్లా స్థాయి యంత్రాంగాలను నడిపించే అధికారులుగా బాధ్యతలు అప్పగించినట్లయితే కొంతైనా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పసిగడ్డ లేకపోయినా అధికారులు పసిగట్టడంలో విఫలమవుతున్నారన్నారు. అసలుకైతే ఒక రకంగా చెప్పాలంటే ప్రజలకు సేవ చేయాలంటే చీదరించుకుంటున్న అధికారులు ఎక్కువ సంఖ్యలో మున్సిపల్ శాఖతో పాటు అన్ని శాఖలలో ఉన్నారన్నారు.అన్ని శాఖలలో అధికారుల అలసత్వాన్ని అధికారుల ప్రజా వ్యతిరేకతను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం తక్షణ కర్తవ్యంగా వెంట...వెంటనే బదిలీలు నిర్వహిస్తూ చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాలన్నీ నాయకుల కబందహస్తాల్లో కొనసాగుతుండగా పార్టీల వారీగా విభేదాలు చూపిస్తున్న నాయకులు ప్రజలకు ఏం సేవ చేస్తారంటూ ప్రశ్నించారు.ప్రతి నాయకుడు ఆయా నియోజకవర్గాల్లో అక్రమ నిర్మాణాల సంఖ్యను ప్రజల ముందు పత్రికా ముఖంగా తెలియజేయాలన్నారు. మోసపూరితమైన, అక్రమమైన అధికారులను నాయకులే ప్రభుత్వాన్ని మెప్పించి,పైరవీలు చేసి దగ్గరుండి తీసుకొచ్చి ఆయా శాఖలలో నింపుకున్నాక ప్రజాసేవ జరగ్గలధా అంటూ సూటిగా అడిగారు. ఇతరులను ప్రశ్నిస్తున్న నాయకులందరూ స్థాయికి మించిన అక్రమాలకు పరోక్షంగా పాల్పడుతున్నారని అంతర్గతంగా ప్రశ్నించుకోలేకపోవడం అవిశ్వాసమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ శాఖ ఆగడాలకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్,పోలీస్ శాఖలు విస్తృతంగా సహకరిస్తున్నాయన్నారు. సామాన్యులకు న్యాయం జరగాలంటే ఒక్కొక్క శాఖ సిద్ధపరచిన అక్రమ నిర్మాణాల అనుమతులను ప్రభుత్వం వెలుగులోనికి తీసుకురావాలన్నారు.అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తున్న సామాన్యులను నాలుగు శాఖల చుట్టూ తిప్పిస్తూ చిత్రవధకు గురి చేస్తున్నారన్నారు.మున్సిపల్ శాఖ నియమాలకు విరుద్ధంగా అనుమతించబడుతున్న అక్రమ నిర్మాణాల అనుమతులను కాంగ్రెస్ నాయకులు ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారన్నారు. ప్రజలు ఏరుకోరి ఏర్పరచుకున్న నాయకులు ప్రజలకు వెన్నుపోటుదారుల్లా తయారవుతున్నారని హెచ్చరించారు. గతంలో వాళ్లకు ధీటుగా మేము ఏమైనా తక్కువ నా అంటూ ఇటు నాయకులు అటు అధికారులు విస్తృతమైన వ్యాపారాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ నిర్మాణాలను కట్టడి చేయకపోతే ప్రభుత్వంపై ప్రజలు మరో తిరుగుబాటు యుద్ధాన్ని చేయాల్సి వస్తుందని అలాంటి సమయాన్ని ప్రజా పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వం పసిగట్టలేకపోతుందన్నారు. పత్రికల్లో,టీవీలలో సోషల్ మీడియాలో అక్రమ నిర్మాణాల పరంపర విషయాన్ని నిగ్గుతేల్చే విధంగా ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయబడుతున్నప్పటికిని వాటిలో నిజ వాస్తవాలను పసిగట్టాల్సిన అధికారులు అసత్యమని దుష్ప్రచారం చేయుచు ఇటు నాయకులను ప్రభుత్వాన్ని మోసంచేస్తూ అబ్బో గడుపుకుంటున్నారన్నారు. అధికారులంతా ఏకమై ప్రభుత్వాన్ని నమ్మిస్తూ సామాన్యులను భాదునాం చేస్తున్నారన్నారు. సామాన్యులను పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్న అధికారులు రానున్న కాలంలో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ప్రభుత్వ శాఖలను పటిష్టం చేయండి పేద ప్రజల కోసం పనిచేయండంటూ ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు సూచించారు.

# మహిళలకు ఇచ్చే గౌరవమే మహిళా దినోత్సవం

**మహిళాభివృద్ధిని ఏ శక్తి అడ్డుకోలేదు..**
**భావి తరాల భవిష్యత్తు నిర్మాణంలో మహిళా పాత్ర అత్యంత గొప్పది**
**దేశవ్యాప్తంగా మహిళల శక్తి పెరుగుతుంది**
**సమానత్వానికి ప్రతిరూపం మహిళా శక్తి**
**మహిళలను గౌరవించాలి మానవత్వాన్ని చాటుకోవాలి**
**వి శోభ విశ్రాంత ఆచార్యురాలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగంలో విభాగాధిపతి ఆచార్య పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని లింగ సమానత్వం-అభివృద్ధి అనే అంశంపై విస్తృత ఉపన్యాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ వి. శోభ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో సాధికారత సాధించాలని అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలని అందుకు ప్రభుత్వాలు సహకరించాలని తద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. మరీ ముఖ్యంగా మహిళలు ఉన్నత విద్యలో ముందుకు రావడం ద్వారా కుటుంబం సమాజం బలోపేతం అవుతుందని తెలియజేశారు. దేశవ్యాప్తంగా మహిళలకు గౌరవం తగ్గిపోయింది అన్నారు. దేశ అభివృద్ధిలో సమానత్వం కాకుండా ప్రధాన పాత్ర పోషించడంలో మహిళా శక్తి ముందు వరుసలో ఉందన్నారు ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించడంలో మహిళా శక్తి గొప్పతనాన్ని చాటుతుందన్నారు. ఈ సందర్భంగా ఆచార్య పెద్దమల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్రాంత ఆచార్యురాలు వి శోభ ఇచ్చిన సందేశాన్ని విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణానికి సందేశంగా ఉపయోగించుకోవాలన్నారు ప్రభుత్వ పాలనా శాస్త్రం అభివృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషించిన అధ్యాపకులలో విశ్రాంత ఆచార్యురాలు వి శోభ తినలేని విధంగా కృషి చేశారన్నారు మహిళా దినోత్సవం రోజున మాత్రమే ప్రసంగాలు చేయుచూ మహిళల పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తున్నామనుకోవడం ఆత్మ పరీక్షతో సమానమన్నారు. మహిళలను సోదరీమణుల గౌరవించుకోవడం మన వ్యక్తిగత స్వభావాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పారా ఒలిపిక్స్ లో పతకం సాధించిన రీసెర్చ్ స్కాలర్ డి. రమాదేవిను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్.మామిడి లింగయ్య, డా. చీకటి శ్రీను, డా.బండి శ్రీను, డా.మోహన్ పరిశోధక విద్యార్థులు విభాగం పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యంతర ఫలితాలు ఎవరిమేలు కోసం

**విస్తృతమైన పోరాటాల మధ్య గ్రూప్ వన్ ఫలితాలు విడుదల**
**జనాభా లెక్కల చట్టబద్ధత పూర్తి కావస్తున్న వేళ మరో గందరగోళం**
**సీఎం మాటిచ్చాడు అధికారులు మాట తప్పుతున్నారు**
**ఎస్సీ వర్గీకరణ అమలు చట్టబద్ధత రూపించబడ్డాకే ఫలితాలు విడుదల చేయాలి**
**ఉద్యోగ నియామకాల్లో ఊహించిన విధంగా నష్టపోయింది ఎస్సీ మాదిగలే**
**కాస్తంత ఓపిక చేయండి కాలానుకూలంగా న్యాయంచేయండి**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

రాష్ట్ర వ్యాప్తంగా విడుదల కాబోతున్న గ్రూప్ వన్,గ్రూప్ టు,గ్రూప్ త్రీ,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఇతర ఫలితాల విడుదలలో ప్రభుత్వ నిర్ణయం ప్రశ్నార్థకంగా మారిందని డాక్టర్ బరిగెల శివ మనోవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో అనేక విధాలుగా ఉన్నత స్థాయి ఉద్యోగాలను కోల్పోయిన ఎస్సీ మాదిగ సామాజిక వర్గీయులు 59 కులాలుగా ఎంతో వెనుకబాటుతనానికి గురయ్యారన్నారు. ప్రస్తుతం విడుదల కాబోతున్న ఉద్యోగ మెయిన్ రాత పరీక్ష ఫలితాల విడుదలలో తిరిగి మళ్లీ నష్టం వాటిల్లె ఆస్కారం ఉందన్నారు. ఒకవైపు ఎస్సీ వర్గీకరణ, మరోవైపు బీసీ కులగణన 42 శాతం రిజర్వేషన్ ప్రధాన అంశాలుగా రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలను ఆమోదిస్తూ తీర్మానం చేయగా తీర్మానించబడిన అంశాల ప్రాతిపదికన జనాభా లెక్కల ఆధారంగా ఉద్యోగ అనుభవ ఫలాలు పొందాల్సిన సమయంలో మధ్యస్థంగా రాత పరీక్ష ఫలితాలను టీజీపీఎస్సీ శాఖ ద్వారా విడుదల చేస్తున్నామని తేదీలను ప్రకటించడం ఎస్సీ వర్గీయులను,బీసీ వర్గీలను మనోవేదనకు గురిచేస్తుందన్నారు.ఎస్సీ వర్గీకరణ తుదిఫలితం చట్టబద్ధత రూపుదాల్చాకే అన్ని రాత పరీక్ష ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా మాత్రమే విడుదల చేస్తున్న ఫలితాల్లో ఉద్యోగాలు పొందుకునే అవకాశం జనాభా లెక్కల ఆధారాలలో ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగులకు న్యాయం చేసిన వారు అవుతారన్నారు. లేనిపక్షంలో సీఎం గతంలో ఇచ్చిన హామీ మేరకు మధ్యస్థంగా విడుదల చేస్తున్న ఫలితాల ఆధారంగా తీవ్రమైన ఉద్యమాలు తలెత్తే ఆస్కారం ఉందన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు సరిగ్గా పనిచేయాల్సిన సమయంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తూ అక్కరగాని సమయంలో ఆరాటపడుతూ ప్రభుత్వాన్ని గాబర పెడుతున్నారన్నారు. ప్రభుత్వమే పునరాలోచించి ఫలితాల విడుదల పట్ల న్యాయం చేయాలని సూచించారు.

ప్రధానంగా నష్టం జరగనున్న ముఖ్యమైన అంశాలు..

**మాదిగ రిజర్వేషన్ అమలు లేకుండా గ్రూప్-1 ఫలితాలు విడుదల చేస్తే ఎస్సీ అభ్యర్థులు మరోసారి నష్టపోతారు!**

**జీఓ 29 ద్వారా,ఇప్పటికే ఎస్సీ అభ్యర్థులు నష్టపోయారు, ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా రిజల్ట్ ఇస్తే మరొకసారి ఎస్సీ, అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారు!**

**కేవలం నిరుద్యోగులతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడదని మర్చిపోవద్దు!**

**తెలంగాణలో ఎస్సీ కులం లో ఉన్న మాదిగ (ఎస్సీ-మాదిగ) ఇతర ఉపకులాలకు న్యాయం చేయాలని దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతోంది.**

**సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని తీర్పు ఇచ్చింది.**

**బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది,**

**కానీ బీజేపీ కేంద్రంలో 10 ఏళ్లు కాలయాపన చేసింది.**


**ఇప్పుడు సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు వచ్చినా,కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేయకుండా గ్రూప్-1 ఫలితాలు విడుదల చేస్తే, ఎస్సీ మాదిగ అభ్యర్థులు తక్కువ రిజర్వేషన్ పొందే పరిస్థితి వస్తుంది!**

**వర్గీకరణ లేకపోతే మెజారిటీ రిజర్వేషన్ ఎస్సీ ఇతర కులాలకు వెళ్ళిపోతుంది,**

**దీంతో ఎస్సీ మాదిగ అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు, ఆర్థికంగా సామాజికంగా కూడా వెనుకబడతారు.**

**కెసిఆర్ నాయకత్వంలో మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలని కేంద్ర ప్రభుత్వానికి మాదిగ రిజర్వేషన్ చట్టం చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసి పంపింది మనకు తెలిసింది ... అంటే మాదిగల పట్ల మాదిగ ఉపకులాల పట్ల బిఆర్ఎస్ పార్టీకి ఒక కమిటీమెంటు,ఒక కన్సల్ట్,ఉందని మేము ఆరోజు తెలంగాణ సాధించిన వెంటనే అసెంబ్లీ తీర్మానం చేసి చట్టపరంగా కేంద్రానికి ప్రభుత్వానికి పంపడం జరిగింది.**

**ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా గ్రూప్-1 ఫలితాలు విడుదల చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరిస్తున్నాం!**



# ఐనవోలు మల్లన్న ఆలయంలో నిలువుదోపిడీ

**పట్నాల రూపంలో ఒగ్గు పూజరుల దోపిడీ**
**టిక్కెట్ 300.... పైన వసూళ్లు 600**
**ఇదేమీ అని అడిగితే.. భక్తులపైనే ఆగ్రహం**
**పట్టింపు లేని ఆలయఅధికారులు**

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

పేదల దేవుడిగా పేరుగాంచిన ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దర్శనానికి వచ్చే భక్తులు ఆలయంలో నిలువు దోపిడీకి గురవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆలయంలో పట్నం వేసుకునే భక్తుల విషయంలో మాత్రం దోపిడీ భారీ మొత్తంలో ఉన్నట్లు తెలుస్తోంది.

**వందల్లో వసూలు..**

ఆలయానికి వచ్చే మిగతా భక్తులతో పోలిస్తే పట్నం వేసే భక్తులకు ప్రతిసారి చేదు అనుభవాలే ఎదురవుతున్నాయనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవానికి భక్తులు పట్నం వేయాలంటే అధికారికంగా రూ.300 టికెట్ కు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇది ఇక్కడితో ఆపకుండా పట్నం వేసే నిర్వాహకులు అదనంగా 500 డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ లెక్క వందల్లో ఉంటే పెద్ద నష్టం లేదు, కానీ వేలల్లో ఉంటుందని, ఏది ఏమైనా వేలాది రూపాయలు ఇవ్వాలని సదరు నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.

**వాపోతున్న భక్తులు..**

అసలే పేద కుటుంబాలకు చెందిన తాము ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఇక్కడి వరకు వస్తే ఇక్కడి వారు వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని, పేదలమైన మేము వేలకు వేల రూపాయలు ఎలా చెల్లిస్తామంటూ సామాన్య భక్తులు వాపోతున్నారు. అయినప్పటికీ పట్నం వేసే వారు మాత్రం తగ్గేదేలే అంటూ భక్తులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే శనివారం నర్సంపేట నుండి వచ్చిన భక్తులు పట్నం వేసుకుంటే రూ.600 వసూలు చేసినట్లు తెలపడం చూస్తే ఆలయంలో దోపిడీ ఎలా ఉందో అర్థమవుతుంది.

**ఉన్నత అధికారులు స్పందించాలని వేడుకోలు..**

మల్లన్న ఆలయంలో అడుగడుగునా దోపిడీ వ్యవస్థ కొనసాగుతుందని ఆలయ అధికారులు వెంటనే స్పందించి దోపిడీ వ్యవస్థను అరికట్టాలని భక్తులు కోరుతున్నారు. అయితే అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఆలయంలో భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఆలయ ఈవో స్థానికంగా అందుబాటులో ఉండకపోవడం వల్లనే మల్లన్న ఆలయంలో పెద్ద ఎత్తున జరుగుతున్న అవినీతి, దోపిడి వ్యవస్థకు ప్రధాన కారణమని ఆలయ వర్గాల్లోనే జోరుగా చర్చ కొనసాగుతుందంటేనే అర్థమవుతుంది ఆలయంలో పరిస్థితి ఎలా ఉందో...?



# సామాజిక వర్గ మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు

**తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్**
**కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రారంభోత్సవం**
**కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె. లక్ష్మణ్ తదితరులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతిని కొనసాగించుకోవచ్చునని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, విబి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. ఈ నెల 8న శనివారం రోజున కాళోజీ కళాక్షేత్రం హనుమకొండలో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ హాజరై మాట్లాడుతూ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రంలో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు. కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతిజిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకులోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రంలో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాధ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న ఆచార్య ఫార్మసి డీన్ సమ్మయ్య**
**కేఎల్ఆర్ ఫార్మసీ పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్**



కేఎల్ఆర్ ఫార్మసీ కాలేజీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా ఆచార్య ఫార్మసి డీన్ సమ్మయ్య పాల్గొని అధ్యాపకులకు, ఇతర మహిళ ఉద్యోగులకు అభినందనలు తెలిపి అందరిని శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి నిత్యం స్ఫూర్తినిస్తున్నది మహిళలే అని, మహిళలు అమ్మగా అమృతాన్ని పంచుతారని, చెల్లెలుగా అభిమానాన్ని పంచుతారని, అక్కయ్యగా ఆప్యాయతలు పంచుతారని, కష్ట సుఖాలను అనుబంధాన్ని అనురాగాన్ని భార్యగా పంచుకుంటారని, కూతురుగా ఆనందాన్ని ఇస్తారని, స్నేహితురాలుగా మంచి సలహాలు ఇస్తారని, మరియు అమ్మ, అమ్మమ్మగా, నానమ్మగా, సోదరి, భార్య, స్నేహితురాలుగా, ఇంకా ఎన్నో రూపాలలో ప్రేమను పంచుతున్నది స్త్రీ మూర్తి అని, అలాంటి స్త్రీని, మనందరం గౌరవించుదాము, ఏ కష్టం రాకుండా కాపాడుకుందాం, అని విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ఆచార్య ఫార్మసీ డీన్ సమ్మయ్య తెలిపారు. అంతేకాకుండా స్త్రీ లేనిచో జననం లేదు, గమనం లేదు, సృష్టిలో జీవం లేదు, అసలు సృష్టి ఏ లేదు అని, ప్రాణం పోసే దేవుడు కూడా కంటికి కనపడకుండా ఉంటాడేమోగాని, తన ప్రాణాన్ని ప్రాణముగా పెట్టి జన్మనిచ్చిన తల్లి మాత్రము తన ప్రాణం ఉన్నంత వరకు బిడ్డ కొరకు తలపిస్తూనే ఉంటుంది. స్త్రీమూర్తుల కొరకు యునైటెడ్ నేషన్ 1977లో అధికారికంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ప్రకటించారు. స్త్రీ అభివృద్ధి చెందుతే ఆ దేశం కూడా అభివృద్ధి చెందుతుంది కాబట్టి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హిందూ కోడ్ బిల్లును రచించి జాతీయస్థాయిలో దాని అమలు కొరకు శతవిధాలుగా ప్రయత్నించి అదియు అమలుకు నోచుకోకపోవడం వలన, తన న్యాయ శాఖ మంత్రిత్వానికి రాజీనామా చేయవలసి వచ్చింది. స్త్రీ అభివృద్ధి కొరకై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొన్ని ప్రత్యేక అధికారాలు స్త్రీకి రాజ్యాంగంలో కల్పించారు, చదువుకునే హక్కు, ఉద్యోగం చేసే హక్కు, పురుషులతో సమానంగా ఆస్తి హక్కు, మేటర్నిటీ సెలవులను, పిల్లలను దత్తత తీసుకునే హక్కును, ఇలాంటి ఎన్నో ప్రత్యేక హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచారని, స్త్రీ అభివృద్ధి చెందుతేనే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని, స్త్రీలు రాజకీయంగా కూడా ఎదగాలని, దేశం యొక్క ప్రగతి, అభివృద్ధి స్త్రీ యొక్క అభివృద్ధి పైన ఆధారపడి ఉంటుందని, అంతేకాకుండా ఆచార్య గాదె సమ్మయ్య ఈ వేడుకను ఉద్దేశించి, స్త్రీలు, ప్రేమ,శాంతి, ఆప్యాయత, అనురాగమునకు, వాళ్లు ఆదర్శమూర్తులని తెలిపారు. వేడుకలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పురుషోత్తమన్, డాక్టర్ అఖిల, డాక్టర్ రజిత, నాగేశ్వరరావు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు శనివారం విచ్చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గం మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటుపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు రాగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**కేయూ క్యాంపస్: (జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయంలో యువజన కాంగ్రెస్ అలువాల కార్తీక్, గోవిందు శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి కుమార్తె డాక్టర్ నాయిని గోదా రెడ్డి విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల,అధ్యాపకులు,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు మనం ఈ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. విద్యా,వైద్య రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మీరు చదువుతున్న కాకతీయ యూనివర్సిటీని జిల్లా ఎమ్మెల్యేలం అందరం కలిసికట్టుగా యూనివర్సిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా విద్యా రంగం బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు .రాణిరుద్రమ ఏలిన మన జిల్లాలో వారి పోరాట పటిమను ప్రతిబింబించేలా ఆడపిల్లలు చదువుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం హాస్టల్ డైరెక్టర్ డా.రాజ్ కుమార్,ఈసీ మెంబర్ చిర్ర రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా.గజ్జెల మల్లేష్, డా.సురాసి కృష్ణ,డా.తీగల ప్రేమ్ చందర్ సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ మట్టెడ కుమార్ మహ్మద్ పాషా యువజన కాంగ్రెస్ నాయకులు సౌరం రాహుల్ వర్ధన్ నెమలి నితిన్ మరియు లేడీస్ హాస్టల్ డైరెక్టర్లు మరియు విద్యార్థులు సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన ఏసిపి నందిరాం నాయక్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మహిళా దినోత్సవం సందర్భంగా మట్టేవాడ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళ అధికారులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ వరంగల్ ఏసిపి నందిరాం, మడ్డవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్ఐ ఎస్. విటల్, కే .నవీన్ కుమార్, డి. సాంబయ్య, టి. లచ్చయ్యలు, సిబ్బంది పాల్గొన్నారు. ఎసిపి వరంగల్ నందిరాం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అదేవిధంగా పోలీస్ డిపార్ట్మెంట్లో కూడా ప్రముఖ పాత్ర పోషిస్తూ డిపార్ట్మెంట్కు మంచి పేరు తీసుకు వస్తున్నారని పేర్కొని మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.



# మార్చి 8న ఉత్సవం కాదు, మహోజ్వల పోరాట ఘట్టం

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఏదైనా ప్రజాఉద్యమ చరిత్రను మరుగున పర్చాలన్నా, దాని స్ఫూర్తిని చంపేయాలన్నా దాన్ని ఉత్సవంగా మారిస్తే సరిపోతుందని పాలకులు అన్ని దేశాల్లో ప్రయత్నిస్తూనే ఉన్నారు. దానికి ఉదాహరణ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినమైన మార్చి ఎనిమిదికంటే మరొకటుండదు. సరిగ్గా మనం గమనిస్తే దీన్ని వక్రీకరించినంతగా మరొక రోజు మనకు కనిపించదు. పద్దెనిమిదో శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక విప్లవం విస్తరించిన నేపథ్యంలో ప్రధానంగా యూరప్, అమెరికా దేశాల్లో కార్మికులపైన శ్రమదోపిడీ కూడా అంతగానే విస్తరించింది. మహిళా కార్మికులైతే పనిచేస్తున్న చోట, ఇంట్లోనూ దోపిడీ, హింసనూ ఎదుర్కోవాల్సి వచ్చింది. బట్టల మిల్లుల్లో పనిచేసే స్త్రీలు అయితే రోజుకు పదహారు గంటల పాటు బలవంతంగా పనిచేయాల్సి వచ్చింది. గాలి, వెలుతురుతో పాటు ఇతర సదుపాయాల లేమి వల్ల వారు తీవ్రమైన అనారోగ్యానికి గురై ప్రధానంగా కంటిచూపును కోల్పోయారు. తమ చంటి పిల్లలకు పాలివ్వకుండా నిరంతరాయంగా పనిచేయాల్సి రావడం వల్ల మరుగుదొడ్లల్లో పిల్లలకు చాటుగా పాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలీ చాలని వేతనాలు, లైంగిక వేధింపులు అనేక రూపాల్లో అవమానాలు, అణచివేత నిత్యకృత్యమైన తరుణంలో మహిళా కార్మిక లోకాన్ని ఉద్యమించక తప్పని స్థితికి నెట్టివేశాయి. ఈ నేపథ్యంలోనే 1908 మార్చిలో న్యూయార్క్‌లో 15వేల మంది మహిళా కార్మికులు పని గంటలు తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనమందించాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవుకై, పిల్లల బాగోగులు, వారికి ఉచిత విద్యను అందించడం, ఓటింగు హక్కులు కల్పించాలని, పనిచేసే చోట మెరుగైన పరిస్థితులను ఏర్పర్చాలని మహా ప్రదర్శనను నిర్వహించారు. చారిత్రాత్మకమైన ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా మహిళలను మరింత సంఘటిత పరిచేలా, నిర్మాణాత్మకమైన పోరాటాలకు పురికొల్పేలా చేసింది. నిజానికి ఈ గొప్ప పరిణామం వెనుక అర్ధ శతాబ్దానికి పైగా సాగిన అనేక అసంఘటిత పోరాటాలు, చరిత్రకు చేరని ఎన్నో ఘటనలు ఉన్నాయి. అమెరికన్ సోషలిస్టు పార్టీ, జర్మనీకి చెందిన సోషల్ డెమోక్రటిక్ పార్టీ నాయకురాలు క్లారా జెట్కిన్‌తో పాటు రోజా లగ్జెంబర్గ్ లాంటి వాళ్లు భూస్వాములకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా మహిళా శక్తిని సమీకరించి క్రియాశీలకంగా వ్యవహించారు. అమెరికన్ సోషలిస్టు పార్టీ మొదటగా మహిళా ఉద్యమ స్ఫూర్తిని చాటేలా ఫిబ్రవరి 28ని మొదటి మహిళా దినంగా ప్రకటించింది. మనం జరుపుకుంటున్న మార్చ్ 8ని 1910లో కోపెన్ హెగెన్‌లో క్లారా జెట్కిన్ ప్రతిపాదించగా వంద దేశాల ప్రతినిధులు అమోదించారు. 1911 మార్చ్ 25న న్యూయార్క్ నగరంలో ట్రయాంగిల్ అగ్ని ప్రమాదంగా ప్రసిద్ధమైన అక్కడి బట్టల మిల్లులో జరిగిన భారీ అగ్ని ప్రమా దంలో 146 మంది ప్రధానంగా 123 మంది మహిళా కార్మికులు తమ ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ మొత్తంలో కూడా 14 నుండి 23 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళా కార్మికులే ఎక్కువగా ఉన్నారు. అదే కాలంలో ముంచుకొచ్చిన మొదటి ప్రపంచ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ, ప్రపంచవ్యాప్త శాంతిని కాంక్షిస్తూ రష్యన్ మహిళలు నినదించారు. మొత్తంగా మార్చ్ 8 అనేది ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక మహిళా పోరాట దినంగా ప్రాచుర్యం పొంది, ముందు తరాలను మరింతగా ప్రేరేపించి పోరాట జెండాను విడవకుండా సమాన హక్కులు, స్వేచ్ఛకై మహిళా విముక్తికై ఎలుగెత్తేలా నిలిచిపోయింది. 1975 నుండి ఐక్యరాజ్య సమితి కూడా ఈరోజు ప్రాధాన్యతను గుర్తించి ప్రతిఏడాది ఏదో ఒక కొత్త నినాదంతో ఈ పోరాట దినాన్ని జరుపుకోవడం ప్రారంభించింది. ఇంతటి సుదీర్ఘమైన, చైతన్యవంతమైన, ఉద్వేగభరితమైన చరిత్ర కలిగి సగం ప్రపంచానికి సంబంధించిన రోజును 'ఉత్సవం'గా మార్చే పనికి ప్రయత్నాలు ప్రపంచీకరణకు అడుగులు పడడంతోనే మొదలైనా ఆయా దేశాల్లోని భూస్వామ్య వర్గాలు, మత చాందస శక్తులు, పెట్టుబడిదారులు కొత్త చరిత్రను నిర్మించిన మహిళా ఉద్యమ చైతన్యాన్ని నీరుగార్చేలా, దారితప్పించేలా నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నారు. నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో ముడిసరుకులకై సహజ వనరుల వేటలో, మార్కెట్ విస్తరణలో భాగంగా మహిళా శ్రమను చౌకగా పొందే దోపిడీ యత్నాల్లోనూ మహిళా దినం మరింత పలచబడింది. స్త్రీని విలాస వస్తువుగా చూసిన భూస్వామ్యం, సరుకుగా మార్చిన పెట్టుబడి వీటన్నింటికి తార్కిక లెజిటిమసీని ఇచ్చిన మత గ్రంథాలు, మహిళా ఉద్యమాన్ని కొత్త రూపాల్లో అణచివేస్తున్నాయి. ఎన్ని రూపాల్లో అణచివేయవచ్చో, ఎన్ని రంగాల్లో అణిగిమణిగి ఉండేలా చేయవచ్చో వాటన్నిటికి కట్టుబాట్లు, సిద్ధాంత రూపాలను అన్ని మత గ్రంథాలు బోధించాయి. సంఘంలో ఆమె స్థానమంటూ ప్రత్యేకంగా ఏమీలేదని, పురుషుడి వల్లే ఆమె స్థానం నిర్ణయించ బడుతుందని, తనంతట తానుగా తన ఉనికిని వ్యక్తిగా చాటుకునే అవకాశమే లేకుండా సామాజిక అణచివేత కొనసాగుతున్న నేపథ్యంలోనే పెట్టుబడుల ప్రవాహం, మార్కెట్ విస్తరణతో కొత్త రూపంలో అదే స్థితిని కొనసాగించేలా 'ఉత్సవ' నినాదాలు ఊపందుకున్నాయి. భారతదేశ సందర్భంలో అయితే స్త్రీని దేవతీకరించి, ఆదర్శీకరించి ఉత్తమ గుణాలు కలిగిన వ్యక్తి అని కీర్తించే బ్రాహ్మణీయ సంస్కృతి వారిని మరింతగా ఒంటింటి కుందేళ్లుగా మార్చి వేసింది. ప్రశ్నించడాన్ని, స్వేచ్ఛకై ఎలుగెత్తడాన్ని బరితెగింపుగా ప్రచారం చేస్తూ మరింత అణచివేతను అమలు చేస్తున్నది. మరోవైపు నూతన ఆర్థిక విధానాల అమలు తర్వాత వినియోగదారీ సంస్కృతి విచ్చలవిడిగా పెరిగిపోయి మహిళలపై మరింతగా ఇంటాబయటా హింస పెరిగి పోయింది. ప్రభావవంతమైన సినిమా మాధ్యమంలో, మీడియా వ్యాపార ప్రకటనల్లో స్త్రీల చిత్రీకరణ వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా, కేవలం పురుషున్ని సంతోషపెట్టే శారీరక నిర్మాణంగానే చూపించడం పెరిగిపోయింది. ఐటమ్ సాంగ్స్ సంస్కృతి వికృతి రూపం తీసుకుని స్త్రీని కేవలం వినోద వస్తువుగా స్థిరపరిచే వ్యాపార ధోరణి ప్రమాదకర స్థితికి చేరుకున్నది. యాసిడ్ దాడులు, పెట్రోల్ పోయడాలు, నడి బజారులో నరికి వేయడాలు, లైంగికదాడుల ఘటనలు యథావిథిగా కొనసాగుతూనే ఉన్నాయి. మైదాన ప్రాంతాల్లో స్త్రీలపై జరిగే అనేక ఘోర వృత్తాంతాలు కొన్నైనా వెలుగు చూసే అవకాశమున్నా అడవుల్లో ఆదివాసీ పల్లెల్లో ఆదివాసీ మహిళలపై మిలటరీ బలగాలు ఒక అణచివేత సాధనంగా రేప్‌ను ప్రవేశపెట్టిన దుర్మార్గం బయటి ప్రపంచానికి పూర్తిగా తెలియడం లేదు. 'నిర్భయ' చట్టం వచ్చిన తర్వాత మహిళలపై ఇరవైఏడు శాతం లైంగికదాడులు అధికంగా నమోదయ్యాయి. ఇన్ని దుర్మార్గాలు ఇంటా బయటా మహిళలపై జరుగుతుంటే పాలకులు నినాదాలకు పరిమితమయ్యారు. 'బేటీ బచావో..బేటీ పడావో' నినాదమిచ్చిన మోడీ అనుచరగణం అంతా స్త్రీలు కురుచ దుస్తులు ధరిస్తున్నారనో, దేశ సంస్కృతిని మంట గలుపుతున్నారనో వీధుల్లో వీరంగం సృష్టిస్తూ సాంస్కృతిక పోలీసింగ్‌కు పాల్పడుతున్నారు. సనాతన వాదులంతా పితృస్వామ్య, బ్రాహ్మణీయ విలువలు మరింత బలపడేలా తమ ఎజెండాకు పదును పెడుతున్నారు. 'నస్త్రీ స్వాతంత్ర మర్హతి' అని చెప్పిన శాస్త్రాల సంఘ్ పరివార్ పెద్దలు స్త్రీలు వంటింటికే పరిమితం కావాలని బాహాటంగానే ఘోషిస్తున్నారు. వ్యక్తులుగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవించే హక్కులను నిరాకరించి 'శాస్త్రాల'నుసారం, మతం విధించిన పరిమితులకు లోబడి నడుచుకోవాలని ఈ శక్తులు నిర్దేశిస్తున్నాయి. శిశు మందిరాలల్లో చదువులు స్త్రీలకు శిలాశాసనాలను విధిస్తున్నాయి. జాతీయ వాదం పేరుతో హిందూ బ్రాహ్మణీయ ఫాసిజంను అమలు పరుస్తూ మహిళల సాంస్కృతిక హక్కుల్ని అణచివేస్తున్నాయి. ప్రతి ప్రభాతాన టీవీ ఛానళ్ల నుండి ప్రవహించే ప్రవచనాలన్నీ స్త్రీల చుట్టూ సనాతన ఇనుప కంచెలను వేస్తున్నాయి. భక్తి పేరుతో సృజనాత్మకత లేకుండా పారాయణాలను చేయిస్తూ మహిళ మనోవికాసానికి అడ్డుగోడల్ని నిర్మిస్తున్నారు. శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధ వైఖరిని అలవర్చుకొని ఆధునిక జీవన శైలిని ప్రదర్శించే మహిళలను ప్రాశ్చాత్య సంస్కృతికి బానిసలయ్యారంటూ ప్రచారం చేస్తున్నారు. స్వతంత్ర వ్యక్తిత్వాన్ని, ఉన్నతమైన అభిప్రాయాలను కలిగి ఉండి తమ జీవితాన్ని తామే నిర్దేశించుకుంటామంటే సహించని 'సంఘ' జీవులు వీరు. ఫ్లవర్ వాజ్‌లో పువ్వుల్లా,షో కేసుల్లో బొమ్మల్లా ఉండాలని అనుకువ, వినయం, విధేయతల చాటున స్త్రీలను తోలుబొమ్మలుగా ఆడించే ఈ శక్తులకు స్త్రీలు స్వేచ్ఛగా ఆలోచించడం, స్వేచ్ఛాయుత జీవితం గడపడం కంటగింపుగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి స్థితి నెలకొని ఉంటే పాలకులకు, వాళ్ల ఊడిగం చేస్తున్న కార్పొరేట్స్‌కి ప్రతి సందర్భంలోంచి పైసలు పిండుకోవడం కావాలి. 'ఉత్సవ విగ్రహం' అనే మాట ప్రజా బాహుళ్యంలో బహుళ ప్రచారం పొందినది. ఉత్సవ విగ్రహమనేది ప్రయోజనకరమైనది కాదని, అది ఉత్త విగ్రహమేనని దాని సారాంశం. ఏద్దైన చారిత్రక సన్నివేశాన్ని, పోరాట స్ఫూర్తిని, చైతన్యాన్ని, విముక్తి పథాన్ని చూపించే శక్తి ఉన్న ఏ సందర్భాన్నైనా వక్రీకరించి, బలహీనపరిచి తమ ప్రయోజనాలకు, తాము రక్షణగా నిలబడ్డ వారి ప్రయోజనాలకు విఘాతం కలుగకుండా చూసుకుంటారు పాలకులు. సరిగ్గా మార్చ్ 8ని కూడా అలాగే మార్చి వేశారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఆర్భాటం చేస్తున్నారు. కార్పొరేట్స్, ఆస్తిపర వర్గాల మహిళలు, ఉన్నతోద్యోగ స్థానంలో ఉన్నవాళ్లు, అధికార పీఠాల్లో వారందరికి ఇది ఏనాడో ఉత్సవమైంది. న్యూ ఇయర్ లాగానో, వాలైంటైన్స్ డేలాగానో మార్చివేసి కేక్ కట్ చేయడానికి, అభినందనలు చెప్పుకోవడానికి పార్టీలు చేసుకునే స్థాయికి దిగజార్చారు. ఫ్యాషన్ పరేడ్లు, వంటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహించి స్త్రీని 'దేవత' అని, భూదేవంత 'సహనశీలి' అని కుటుంబ బరువును, బయటి భారాన్ని నెత్తిన వేస్తున్నారు. పావలా వడ్డీలు, కుట్టుమిషన్లు, బ్యూటీ పార్లర్లు, ఫ్యాషన్ డిజైనింగ్లను నేర్పి వాటినే 'మహిళా సాధికారత'గా ప్రచారం చేసుకుంటున్నారు. వీటికి తోడు 'ఉత్సవం' అయితే కాస్మొటిక్స్, ఫ్యాషన్ దుస్తులను ఉత్పత్తి చేసే కార్పొరేట్స్‌కి అది కాసులపంటగా మారుతుంది. పండుగలా జరుపుకునే రోజులు పోరాటాలను, త్యాగాలను, విముక్తి పథాలను గుర్తుకు తెస్తాయంటారా? రెక్కలు ముక్కలు చేసుకొని కంపెనీల్లో కాలిపోతున్న మహిళా కార్మికులు, అసంఘటిత రంగంలో కునారిల్లుతున్న అసంఖ్యాక మహిళలు, కుదేలైన వ్యవసాయంలో రుణగ్రస్తులై బతుకులెల్లదీస్తున్నవారు ఇంటికే పరిమితం చేయబడి బయటి ప్రపంచాన్ని కనే అవకాశం లేనివాళ్లంతా తమ చుట్టూ అల్లుకున్న దోపిడీ కంచెల్ని బద్దలుకొట్టి విముక్తి గీతం పాడుకోవడం కోసం ఉద్దేశించబడినది ఈ శ్రామిక మహిళా పోరాట దినం. మహిళల్ని పరాయీకరించి బానిసలుగా చేసిన, వారి శ్రమశక్తిపై పురుషులకు అధికారమిచ్చిన కుల, మత, పితృస్వామిక చట్రాలను కూల్చివేయకుండా ఉండడం కోసం, వస్తు వ్యామోహపు ప్రవాహంలో కొట్టుకుపోయేలా చేయడం కోసమే పోరాట దినం ఉత్సవమైంది. శ్రమ విముక్తి పోరాటంతోనే మహిళా విముక్తి దాగి ఉందన్న సత్యాన్ని మరుగున పరిచేందుకు పోరాటాన్ని నీరుగార్చి 'వేడుక'ను చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే గనుక అన్ని దినోత్సవాల్లాగే మార్చి8 కూడా మారిపోతుంది. దీన్ని ప్రతిఘటించడమే మహిళల కర్తవ్యం కావాలి.

## పోలీస్ స్టేషన్లోని రక్షణ కరువు

**స్టేషన్లో అందరూ చూస్తుండగానే గొంతు కోసిన వైనం**
**మిస్సింగ్ కేస్ క్లోజింగ్ కోసం వెళ్ళిన ప్రేమికులకు ప్రాణహాని**
**పోలీస్ స్టేషన్ రిసెప్షన్లోనే యువకుడి గొంతు కోసిన అమ్మాయి తరపు బంధువు**
**గొంతుకు నాలుగు కుట్లు**
**గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించి ఇంటికి పంపించిన పోలీసులు**
**పోలీస్ స్టేషన్లోనే మాకు రక్షణ లేకపోతే ఇంకా బయట మా పరిస్థితి ఎలా ఉంటుందంటూ వాపోతున్న ప్రేమికులు**



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని షాద్ నగర్ పోలీసు స్టేషన్ లో దారుణం చోటుచేసుకుంది మిస్సింగ్ కేసును క్లోజ్ చేసుకోవడానికి వచ్చిన ప్రేమికులు మిస్సింగ్ కేసును క్లోజింగ్ చేసుకుంటున్న సమయంలో పోలీస్ స్టేషన్లో రిసెప్షన్లో నిలబడి ఉన్న అబ్బాయి నానిని అమ్మాయి తరపు బంధువు రాజేష్ అందరూ చూస్తుండగానే పోలీసుల సమక్షంలోనే అబ్బాయి గొంతు గొంతు కోశారని నందిని, నాని మాకు స్టేషన్ లోనే రక్షణ లేదు ఇక బయట మేము ఎలా బ్రతకగలమని ఆరోపిస్తున్నారు.

## సైబర్ క్రైమ్‌లో డబ్బులు పోగొట్టుకున్న 10 మంది బాధితులకు 1,05,558 రూపాయాల రిఫండ్ ఆర్డర్ కాపీలు అందజేత



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

సైబర్ క్రైమ్‌కు గురై 1,36,585 రూపాయల డబ్బులు పోగొట్టుకున్న (ఐజ పోలీస్ స్టేషన్ పరిధిలో -3, ధరూర్ -2, శాంతినగర్ -1, రాజోలి - 1, అలంపూర్ -1, మల్దకల్ -1, గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో - 1 గురు) బాధితులకు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ పి సత్తయ్య, ఇనస్పెక్టర్ జి రాజు, రిఫండ్ ఆర్డర్ కాపీలను అందజేసారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 కు లేదా సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యడం ద్వారా ఆయా పోలీస్ స్టేషన్ లలో ఉన్నా సైబర్ వారియర్స్, జిల్లా సైబర్ క్రైమ్ బ్యూరో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాదితుల డబ్బును సంబంధిత బ్యాంక్ అకౌంట్ లలో అమౌంట్ ను ఫ్రీజ్ చేసి శనివారం గద్వాల జిల్లా డిఎల్ఎస్ఏ కోర్టు ద్వారా %=o%.1,05,558 లకు సంబంధించిన రిఫండ్ ఆర్డర్స్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరాల గురైతే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో 24 గంటలలోపు పిర్యాదు చేస్తే పోగొట్టుకున్న అమౌంట్ తిరిగి పొందేందుకు కృషి చెయ్యడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్, మల్దకల్ ఎస్సై నందికర్, ఐజ ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అంకిత్ కుమార్

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. శనివారం ఉదయం ఈస్ట్ జోన్ కార్యాలయమునకు చేరుకున్న అంకిత్ కుమార్ డీసీపీ రవీందర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ పరిధిలోని అధి కారులు నూతన డీసీపీని మర్యాద పూర్వ కంగా కలుసుకొని పుష్పాగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు.

## పెట్రోల్ బంక్‌లో సిబ్బంది దిలీప్‌పై దాడి ఘటనలో పలువురిపై కేసు నమోదు

**కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ**

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

శనివారం ఉదయం పరకాల గ్రామానికి చెందిన కటుకు గణేష్, నల్లెల గణేష్ ,గోపగాని శివ, వైనాల లక్ష్మణ్, మల్లెబోయిన జ్ఞాన వర్ధన్ అను ఐదుగురు శనిగరం గ్రామ శివారులోని పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గాజుల దిలీప్ కుమార్ అను అతడిని పెట్రోల్ పోయమని గొడవకు దిగి అతడిని బూతులు తిట్టి, చేతి కడెంతో కొట్టి గాయపరిచిన విషయంలో వారి పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు.

## అదానీ, అంబానీలతో పోటీపడేలా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**మహిళలు రాణించాలంటే చదువుకోవాలన్న రేవంత్ రెడ్డి**
**మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడి**
**అవకాశం ఇస్తే మహిళలు నిరూపించుకుంటారని వ్యాఖ్యలు**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

అదానీ, అంబానీలతో పోటీపడేలా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు రాణించాలంటే చదువుకోవాలని ఆయన పేర్కొన్నారు. కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో నూతన భవన నిర్మాణాలకు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐలమ్మ యూనివర్సిటీ విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలతో పోటీ పడాలని ఆకాంక్షించారు. మహిళలకు అవకాశం లభిస్తే వారు తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా 100 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి సోలార్ విద్యుత్ సరఫరా చేసే విధంగా మహిళా సంఘాలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

**ఇందులో ప్రాంతీయ పార్టీల కుట్ర ఉంది**
**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్**

నిజామాబాద్,మార్చి8(జై భీమ్ న్యూస్):

డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయన్నది ఉత్త ప్రచారమని నిజామాబాద్ బిజెపి ధర్మపురి అరవింద్ కొట్టి పారేశారు. ఇది కావాలని చేస్తున్న దుష్ప్రచారం అన్నారు. కేవలం ప్రాంతీయ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు వెళ్లలేదని స్పష్టత ఇచ్చారు.

# పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారు

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఏ రంగంలో చూసినా మహిళలు పోటీ తత్వంతో ముందు వరుసలో నిలుస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాళోజి కళా క్షేత్రంలో మొదటి సారిగా పెద్ద ఎత్తున మహిళలతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని అన్నారు. వరంగల్ జిల్లాలో రాణి రుద్రమదేవి ఆశయాలు , ఆశీస్సులు ఉన్నాయేమో రాష్ట్రంలోని ఏ జిల్లాలో లేని విధంగా మన జిల్లాకు కలెక్టర్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, కమిషనర్లు, పోలీస్ అధికారులుగా మహిళలే ఎక్కువగా వస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు పోటీ తత్వంతో ముందున్నారని, ఈ విషయంలో అందరం అభినందించాలన్నారు. ఎక్కువ శాతం మహిళల్లో పురుషులకంటే వెనుకబడి ఉన్నామని, పురుషులంటే ఏదో గొప్ప అని, ఇంకా ఏవేవో అనుకొని ఉండవద్దని, మహిళలు ఆత్మస్థైర్యం పెంపొందించుకొని మేము ఏ విషయంలోనూ తక్కువ కాదు అనే భావనతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా అగ్రస్థానంలో మరింత ముందు నిలుస్తుందన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలే అగ్రస్థానంలో నిలుస్తున్నారని అన్నారు. మహిళలు ఆదర్శంగా ఉండాలని, భావితరాలు చెప్పుకునే విధంగా జిల్లాను మరింత అగ్రస్థానంలో నిలపాలన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ మహిళల సంక్షేమం విషయంలో ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమాజంలో మహిళల పట్ల గృహహింస కేసులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాధిత మహిళలకు సమీప అంగన్వాడీ కేంద్రాల బాధ్యులు కౌన్సిలింగ్ అందించాలన్నారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల్లో భాగస్వామ్యం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను కూడా మహిళా సంఘాలకు అప్పగించినట్లు తెలిపారు. మహిళల సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడిపించే కార్యక్రమం తో పాటు, సోలార్ శక్తి ఉత్పత్తి కేంద్రాలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పి నడిపించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఏ రంగంలో అడుగుపెట్టినా ఆ రంగంలో విజయం సాధిస్తారనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకెళు తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలు పాల్గొనాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా నెలకొల్పే యూనిట్లలో మహిళలు భాగస్వామ్యం కావాలని, ప్రగతి పథంలో నడవాలని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేస్తున్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు, తల్లులు రోజు వస్తుంటారు కనుక వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాగే ముందుకెళ్లాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు వివిధ సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ముఖ్య అతిథి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈవి శ్రీనివాస రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పి హైమవతి, కేయూ పాలక మండలి సభ్యులు కె అనితా రెడ్డి, ఆర్డేడీ ఝాన్సి లక్ష్మి బాయి, మాజీ కార్పొరేటర్ రావుల కోమల కిషన్, డీఆర్డీఓ ఏపిడి శ్రీనివాస్ రావు, సిడిపిఓలు విశ్వజ, స్వాతి, స్వరూప, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, మిషన్ శక్తికో ఆర్డినేటర్ కళ్యాణి, సీనియర్ అసిస్టెంట్ వెంకట్ రాం,ఇఓ సింధు రాణి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్. మెప్మా డిఎంసి రజిత రాణి, సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.





# యూజీసి నూతన ముసాయిద, బిల్లు, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేవే..

**కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వై వెంకయ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ కౌన్సిల్ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వై వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన యు జి సి నూతన ముసాయిదా, బిల్లు యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మొత్తం కూడా కాషాయకరిస్తూ పాఠ్యాంశాలను మారుస్తూ చరిత్రని వక్రీకరిస్తు విద్యారంగాన్ని అశాస్త్రీయం వైపు తీసుకెళ్లడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలహీనపరుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ ఎంఎన్ సి విద్య సంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తుందన్నారు .ఈ దేశంలో విద్య పేద వర్గాలకు అందని ద్రాక్షల మారింది అన్నారు. పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ పి నాగరాజు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల కనీసం శిత్తశుద్ధి కూడా లేదన్నారు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదంటేనే ఈ ప్రభుత్వానికి విద్యారంగం మీద ఉన్న బాధ్యత ఏంటో అర్థమవుతుందన్నారు రాష్ట్రంలో 7000 కోట్లకు పైగా రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు పెండింగ్లో ఉన్నాయన్నారు




దీనివల్ల విద్యా అబ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు 4 ప్రైవేట్ యూనివర్సిటీలకు జెట్ స్పీడ్ లో అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలకు వీసీ లను నియమించకుండా యూనివర్సిటీ అభివృద్ధిని కుంటుపరుస్తుందన్నారు తక్షణమే రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని అలాగే యూనివర్సిటీలకు వీసీ లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కౌన్సిల్ లో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు పీడీఎస్ యు మాజీ సహాయక కార్యదర్శి బండి కోటేశ్వర్ మాట్లాడారు ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా గుర్రం అజయ్ మరి మహేష్ కోశాధికారిగా పవన్ ఉపాధ్యక్షునిగా సుమంత్ సహాయక కార్యదర్శిగా సందీప్ కమిటీ సభ్యులుగా ఉడత గణేష్ శ్రీను అనిల్ రాజేష్ శ్రీనివాస్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్ళముందే భర్త ఇద్దరు పిల్లలను కోల్పోయిన తల్లి

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో సరదా ప్రయాణం తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదవశాత్తు ఓ కారు ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఓ కుటుంబం మొత్తం గల్లంతయ్యింది. వరంగల్ జిల్లా ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ అతని భార్య, కుమార్తె, కుమారునితో కలిసి కారులో వెళు న్నారు. సంగెం మండలం తీగరాజుపల్లి సమీపంలోకి రాగానే కారు అదుపు తప్పింది. దీంతో నేరుగా ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లింది కారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో సోమారపు ప్రవీణ్ కుటుం బం మొత్తం గల్లంతైంది. వెంటనే స్పందించిన గ్రామస్థులు.. ప్రవీణ్ భార్య కృష్ణవేణిని ప్రాణాలతో కాపాడారు. కొన ఉపిరితో కొట్టుమిట్టాడుతున్న కుమారుడిని రక్షించిన హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు. చివరికి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. అయితే కాలువలో గల్లంతైన తండ్రీకూతురు కోసం తీవ్రంగా గాలించగా.. చివరికి తండ్రి ప్రవీణ్, కూతురు హర్షిణి మృత దేహాలను వెలికితీశారు. కారు ప్రమాదానికి సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు.. హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు.. ఈ ప్రమాదంతో గాయపడ్డ తల్లి కృష్ణవేణి ఆస్పత్రిలో చికిత్స పొందు తోంది. తన కుటుంబం కళ్ల ముందే ప్రాణాలు కోల్పోవడాన్ని జీర్ణించుకోలేక ఆ తల్లి తల్లడిల్లుతోంది. ప్రాణాలతో బయటపడిన ఆ తల్లి గుండెలు బాదుకుంటూ రోదిస్తోంది.

## ఘనంగా ముగిసిన శ్రీపాద రావు జయంతి ఉత్సవాలు

**పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ**




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తగినంత ప్రోత్సాహం అందిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎస్ఎస్ఎస్ యువసేన వ్యవస్థాపకుడు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి అన్నారు. మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో వారం రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్స్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదరావు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులు పరీక్ష సమయంలో చదువు పై దృష్టి సారించాలని మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎలైట్ నాచారం అధ్యక్షుడు మామిడాల రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుక కృష్ణా రెడ్డి, జావీద్, శేఖర్, ఎస్ఎస్ఎస్ యువసేన సభ్యులు కిషోర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, కరుణాకర్, సాయిచంద్, ఆరెల్ల శ్రీధర్, అలేటి శ్రీకాంత్, అక్షంత్ పడాల, నవీన్ యాదవ్ , సెబాస్టియన్, కమల్, జెస్సీ,సన్ని, యశ్వంత్, మహేష్, సృజల్,వజీర్ తధితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులను సత్కరించిన కేయూ ఇన్స్పెక్టర్ రవికుమార్





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేయూ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న 11 మంది మహిళ ఉద్యోగులను శనివారం సాయంత్రం శాలువాలు, చీరలతో కేయూ పోలీసు సిబ్బందితో కలసి సత్కరించారు ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్ . అనంతరం కేక్ కట్ చేసి వారికి తినిపించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవీందర్, శ్రీకాంత్, మాధవ్, సిబ్బంది మల్లారెడ్డి, సంపత్, పాషా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పోరాటాన్ని ఉధృతం

**మాదిగ రిజర్వేషన్ అమలు లేకుండా గ్రూప్-1ఫలితాలు విడుదల చేస్తే ఎస్సి అభ్యర్థులు మరోసారి నష్టపోతారు.**

**జి.ఓ 29 ద్వారా ఇప్పటికీ ఎస్సి అభ్యర్థులు నష్టపోయారు, ఎస్సి వర్గీకరణ అమలు చేయకుండా రిజల్ట్స్ ఇస్తే మరొకసారి ఎస్సీ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారు**

**కేవలం నిర్యోగులతోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిందని మర్చిపోవద్దు**

**తెలంగాణలో ఎస్సీ కులంలో ఉన్న మాదిగ,ఇతర ఉపకులాలకు న్యాయం చేయాలని దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతుంది**

**సుప్రీంకోర్టు వర్గీకరణ అమలు చేయాలని తీర్పు ఇచ్చింది**

**మంద కృష్ణ మాదిగ పిలుపు**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత రాకముందే గ్రూప్-1,గ్రూప్-2, గ్రూప్-3, హెచ్ డబ్ల్యూఓ, ఎక్సటెన్షన్ ఆఫీసర్స్ మొదలగు ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయమైన చర్య.దీని ద్వారా మాదిగలు,ఉప కులాలకు అలాగే ఎస్సీ వర్గీకరణ కోరుతున్న అన్ని కులాలకు తీవ్ర నష్టం జరుగుతుంది.ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ నియామకాలకు సిద్ధపడడం చేపట్టడం దారుణం..ఉద్యోగ నియామకాల ఫలితాలు వెంటనే నిలిపివేయాలి.ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తరువాతనే అన్ని రకాల ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ...రేపటి నుండి ఎంఆర్పిఎస్,ఎంఎస్పి అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అన్ని జిల్లా మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టాలని పిలుపునిస్తున్నట్లు మంద కృష్ణ మాదిగ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మహిళా సంఘాలకు రైస్ మిల్లులు.... గోదాములు







**గురుకులాలకు మహిళా సంఘాల నుంచి పౌష్టికాహారం సరఫరా**
**కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా మహిళా సంఘాలను తీర్చిదిద్దుతాం..**
**మహిళా సంఘాల బలోపేతంతోనే 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ**
**ఇందిరమ్మ శక్తి.. ఎన్టీఆర్ యుక్తిని స్ఫూర్తిగా తీసుకుంటా...**
**పంట ఎండినా.. ప్రమాదాలు జరిగినా పైశాచిక ఆనందం పొందుతున్న బీఆర్ఎస్ నేతలు**
**ఇందిరా మహిళా శక్తి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**ఇందిరా మహిళా శక్తి పాలసీ ఆవిష్కరణ**

హైదరాబాద్(జైభీమ్ న్యూస్)

రాబోయే రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం, తాను తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.ఐకేపీ కేంద్రాల్లో మహిళా సంఘాల కొనుగోలు చేసే వడ్లను ఆ గోదాముల్లో నిల్వ చేయడంతో పాటు మిల్లింగ్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి,ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పచెబుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.ఐకేపీ కేంద్రాల నుంచి వడ్లు తీసకుంటున్న కొందరు మిల్లర్లు పందికొక్కుల్లా వాటిని కాజేస్తున్నారని,వాటిని తిరిగి ఇవ్వడం లేదని, లెక్కలు చెప్పడం లేదని సీఎం విమర్శించారు.ఈ నేపథ్యంలో ప్రతి మండలంలో రైస్ మిల్లులు,గోదాముల నిర్మాణం మహిళా సంఘాలు చేపట్టేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వమే స్థలం ఇవ్వడంతో పాటు రైస్ మిల్లులు, గోదాముల నిర్మాణాలకు అవసరమైన రుణాలు ఇప్పిస్తుందని సీఎం తెలిపారు.మహిళా సంఘాలు తమపై కాళ్ల నిలబడినప్పుడే తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని సీఎం అన్నారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాల కాలేజీల్లో విద్యార్థులకు పౌష్టికాహారం మహిళా సంఘాల నుంచి సరఫరా చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సెర్ప్ సీఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు.

**తొలగిన చంద్ర గ్రహణం.. సంఘాలకు వెలుగు..**

తెలంగాణలో మహిళా సంఘాలకు,ఆడ బిడ్డలకు చంద్ర గ్రహణం తొలగిందని, స్వయం సహాయక సంఘాల మహిళలు మండల కేంద్రాలకు వెళ్లే అవకాశం లేకుండా నాడు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు.ఆడ బిడ్డలు నిర్ణయం తీసుకొని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆశీర్వదించడంతో 15 నెలల కిత్రం ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సీఎం అన్నారు. ఇప్పుడు ఆడ బిడ్డలు తలెత్తుకొని వెలుగు,స్వేచ్ఛను చూస్తున్నారన్నారు.పదేళ్ల నాటి పాలనను ఏడాది తమ పాలనను మహిళలు స్వయంగా చూస్తున్నారని సీఎం తెలిపారు.మంత్రులు, అధికారులను సమన్వయం చేసి సంఘాలను బలోపేతం చేయాలని తాము నిర్ణయించామని,సంఘాలు బలోపేతమైనప్పుడే తెలంగాణ 1ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**సోలార్ విద్యుత్ ఒప్పందాలు.. ఆర్టీసీ బస్సులు..**

ఐకేపీ సెంటర్లు నిర్వహించే మహిళలకు గతంలో డబ్బులు ఎప్పుడు ఇస్తారో తెలియదని, తాము వెంటనే చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను సంఘాలకే అప్పగించామని, గతంలో జత బట్టలు కుడితే రూ.25 ఇస్తే తాము దానిని రూ.75కు పెంచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి సమావేశాలకు భవనాలు ఉండాలని నిర్ణయించి ప్రతి జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంఘం భవనానికి అనుమతించి ప్రతి భవనానికి రూ.25 కోట్లు కేటాయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు.అదానీ, అంబానీలు మాత్రమే నిర్వహించే సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాల చెంతకు చేర్చామని సీఎం అన్నారు.మహిళా సంఘాలు 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు నిర్వహించి విద్యుత్ శాఖకు అమ్మేలా చేశామన్నారు.సోలార్ విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నామంటే అందుకు తమకు ఆడ బిడ్డలపై తమకు ఉన్న నమ్మకమే కారణమన్నారు. కేసీఆర్ బంధువులు, పెట్టుబడిదారులకే పరిమితమైన ఆర్టీసీ బస్సుల లీజులను మా బంధువులుగా భావించే సంఘాల్లోని మహిళలకు తాము అప్పగించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా సంఘాలు ఆర్టీసీకి 1000 బస్సులు లీజుకు ఇస్తున్నాయని,ఇవ్వాళే 150 ఎలక్ట్రిక్ బస్సులు ఆర్టీసీకి సంఘాలు అందజేశాయని సీఎం వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్‌తో మహిళా సంఘాలు పోటీపడేలా హైటెక్ సిటీ పక్కన ఇన్ఫోసిస్,విప్రో వంటి ప్రముఖ సంస్థల పక్కన మహిళా సంఘాలకు 150 షాపులు కేటాయించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.అక్కడ సంఘాలు తమ ఉత్పత్తులను విక్రయిస్తూ కార్పొరేట్ సంస్థలతో పోటీపడాలని,తాము అన్ని విధాలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి అభయమిచ్చారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాలు ఉత్పత్తులకు పన్నుల మినహాయింపుతో పాటు ముడి సరకు కొనుగోలుకు అవసరమైన రుణాలు ఇప్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కేసీఆర్ తొలి అయిదేళ్లు తన మంత్రివర్గంలో మహిళలను తీసుకోలేదని,ఈ రోజు మంత్రులుగా ఉన్న కొండా సురేఖ,సీతక్క మహిళల తరఫున నిలబడి కొట్లాడుతున్నారని,మహిళాల పక్షాన మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

**రేవంతన్నగా బాధ్యత తీసుకుంటున్న....**

మహిళలు పరిపాలనలో భాగస్వాముల కావాలని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తీసుకువచ్చారని, మహిళలు ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని సోనియా గాంధీ మహిళా రిజర్వేషన్లకు ఆమోదం తెలిపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.సంఘాల్లోని మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటే వారికి సీట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆడ బిడ్డల సంక్షేమమే ఎజెండాగా మొదటి సంవత్సరంలోనే రూ.21 వేల కోట్ల జీరో వడ్డీ రుణాలు ఇచ్చి మహిళలు తలెత్తుకునేలా చేశామని సీఎం తెలిపారు. ప్రస్తుతం మహిళా సంఘాల్లో 65 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని, వారి సంఖ్యను కోటికి పెంచేందుకు వీలుగా సంఘాల్లో చేరే మహిళల వయస్సును 18 నుంచి 15 ఏళ్లకు తగ్గించడంతో పాటు 60 ఏళ్లకుపైన ఉన్నవారిని తీసుకుంటామని సీఎం వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని సీఎం స్పష్టం చేశారు.మొదటి తరం ఇందిరమ్మను అమ్మ అని పిలిచారని,రెండో తరం ఎన్టీఆర్‌ను అన్నను చేశారని.. ఇప్పుడు రేవంతన్నగా మీరంతా తనను పిలుస్తున్నారని సీఎం అన్నారు. తనను కుటుంబ సభ్యునిగా భావిస్తున్నారని, అన్న అంటే ఆ కుటుంబాల బాధ్యతను తీసుకోవడమేనని సీఎం భావోద్వేగంతో అన్నారు. ఇది పేగు బంధానికి అతీతమైందని, ఆడ బిడ్డల ఆశీర్వాదంతోనే తాను ఈ రోజు మీ ముందు నిలబడగలిగానని,ఈరోజు తానుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిలబడి మాట్లాడుతున్నానంటే అందుకు ఆడబిడ్డల ఆశీర్వాదమే కారణమని సీఎం అన్నారు.ఇందిరమ్మ శక్తి... ఎన్టీఆర్ యుక్తిని స్ఫూర్తిగా తీసుకొని కోటి మందిని అభివృద్ధిని పథంలోకి తీసుకెళతానని సీఎం తెలిపారు.

**పైశాచిక ఆనందం ఎందుకు...**

ఎస్సెల్బీసీ టన్నెల్ కూలినా, రోడ్డుపై ప్రమాదం జరిగి మనుషులు చనిపోయినా.. ఎండలతో పంటలు ఎండినా బీఆర్ఎస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని. సంబురాలు చేసుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.పదేళ్లు అధికారంలో ఉన్న వారికి పది నెలల పాలనపై ఏడుపు ఎందుకని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.పదేళ్లు పాలనలో ఉన్న వారు తమ అనుభవాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించాలని,సూచనలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. పైశాచిక ఆనందం ఉన్నోళ్లు బాగుపడిన చరిత్ర ఎక్కడా లేదని, ఏడుపులు ఆపి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.కుల గణనలో పాల్గొనాలని సూచించారు. కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేసే దాకా తమ ప్రభుత్వం విశ్రమించదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సభ అనంతరం రూ.22, 793 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును, బీమా,ప్రమాద బీమా పథకాలకు సంబంధించిన రూ.44.80 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు అందజేశారు.పాటల రచయిత చరణ్ కౌశిక్,గాయని మధుప్రియ తదితరులను ముఖ్యమంత్రి సత్కరించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్స్ కు వర్చువల్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 పాలసీని ఆవిష్కరించారు. ఇందిరా మహిళా శక్తి సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఉత్పత్తి చేస్తున్న వస్తువులు,వాటి మార్కెటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ ఉద్యమకారిణి,మహిళా జర్నలిస్ట్ జలజ,తెలంగాణ సాంస్కతిక సారథి వెన్నెల రచించిన పాటలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు,సీతక్క,కొండా సురేఖ,జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో
# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

హనుమకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాజీపేట మండలం సోమిడిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన, వరంగల్ షీ టీం సీఐ సుజాత మహిళా సాధికారతను గురించి, నేటి పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఎంతో ఉన్నతమైన శిఖరాలను అధిరోహిస్తున్నారని. ఇంకా మహిళలు చాలా అభివృద్ధి చెందాలని అందుకు తగిన కృషి చేయాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ సునీత, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.








## మహిళా శక్తి బస్సులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ రెడ్డి, శనివారం ఘనంగా ప్రారంభించారు తెలంగాణ ఆర్టీసీలో ఇక నుండి మహిళ సంఘాల బస్సులను నడపనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇవాళ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఆర్టీసీలో మహిళా సంఘాల అద్దె బస్సులకు ఇక నడపనున్నారు.అలాగే, తెలంగాణలో స్వయం సహాయక బృందాలు నిర్వహించనున్న 64 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లకు కూడా రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తెలంగాణలోని అంగన్ వాడీల్లో 14,000 టీచర్లు, హెల్పర్ల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వం భారీ బహిరంగ సభ నిర్వహించింది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇందిరా మహిళా శక్తి పాలసీని విడుదల చేసింది.

## ఒక హత్య చేసేందుకు మహిళలకు రక్షణ కల్పించండి

**రాష్ట్రపతికి ఎన్సీపీ నేత విజ్ఞప్తి**

దిల్లీ జై భీమ్ న్యూస్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్) మహిళా విభాగం అధ్యక్షురాలు రోహిణి ఏక్‌నాథ్‌రావు ఖడ్సే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఓ అనూహ్యమైన అభ్యర్థన చేశారు. మహిళలపై పెరుగుతున్న నేరాల అణచివేతకు ఎలాంటి శిక్షా పడకుండా ఒక హత్యకు మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్రపతికి రాసిన లేఖలో అందుకు గల కారణాలను పేర్కొన్నారు. ముందుగా మీకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. బుద్ధుడు, మహాత్మా గాంధీ వంటి వాళ్లు నడయాడిన దేశం మనది. శాంతికి, అహింసకు నిలయం. అలాంటి దేశంలో మహిళలకు రక్షణ కరవైంది. మహిళలపై హింసా ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రెండ్రోజుల క్రితం ముంబయిలో 12 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. అందుకే మానవమృగాల్లో ఉన్న ఇటువంటి దుర్మార్గమైన ఆలోచనావిధానాన్ని అంతమొందించేందుకు మాకు అనుమతినివ్వండి అని లేఖలో కోరారు. ఇటీవల విడుదలైన ఓ సర్వే మన దేశంలోని మహిళలకు రక్షణ లేదని చెబుతోంది. ఆసియాలోనే మన దేశం అసురక్షిత దేశంగా పేర్కొంది. మహిళల కిడ్నాప్‌లు, మహిళల అదృశ్యం కేసులు, గృహ హింస వంటి తీవ్రమైన ఘోరాలు మహిళలపై జరుగుతున్నాయి. కాబట్టి మేం చేసే ఒక్క తప్పును క్షమించాలని మహిళ తరఫున కోరుతున్నా" అని రోహిణి ఖడ్సే తన లేఖలో ప్రస్తావించారు. దేశాన్ని రక్షించుకునేందుకు మహారాణి తారా రాణి, పుణ్య శ్లోక అహల్యా దేవి హెూల్కర్ వంటి వారు కత్తి బయటకు తీశారని, కాబట్టి మెరుగైన సమాజం కోసం తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని రోహిణి ఖడ్సే కోరారు.

## సృష్టికి మూలం మహిళ వారిని గౌరవించుకుందాం

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

ఈ సృష్టికి మూలం అయినా మహిళలను గౌరవించుకునే మార్చ్ 8 (అంతర్జాతీయ మహిళా దినోత్సవం) సందర్భంగా మహిళా సిబ్బంది ని సత్కరించిన సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారు. మరియు ప్రపంచానికే స్త్రీపట్ల గౌరవం నేర్పిన భారత్ లో నేడు స్త్రీల పై అకృత్యలు, హింస పెరుగుతుండడం ఆందోళన కల్పించే విషయం,సమాజంలో మహిళలు ఇంకా అత్యున్నత శిఖరాలకి చేరి అసమానతలు లేని సమాజంగా మార్పు రావాలని కోరుకున్నారు.



## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు







**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పరిపాలన విభాగం మహిళా అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## సినీ, నిజజీవితంలో వారి పాత్ర మరువలేను

**మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిరు**

**హైదరాబాద్,మార్చి8(జై భీమ్ న్యూస్):**

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిరంజీవి తన సినీ జీవితంలో భాగ్గస్వాములుగా ఉన్న హీరోయిన్‌లకు, నిజజీవితంలో అసలు హీరోయిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మెగా ఉమెన్స్ పేరుతో స్పెషల్ ఇంటర్వ్యూ విడుదలైంది. అమ్మ అంజనాదేవి, సోదరీమణులు, సోదరుడు నాగబాబుతో చిరంజీవి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలు పంచుకున్నారు.చిన్నతనం నుంచి మా తల్లిదండ్రులు మాకు స్వేచ్ఛను ఇచ్చారు. సినిమాల్లోకి వెళ్తానంటే కాస్త భయపడినప్పటికీ కాదని మాత్రం చెప్పలేదు. వాళ్లు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే మరింత బాధ్యతాయుతంగా ముందుకుసాగాను. షూటింగ్స్‌లో అలసిపోయి వచ్చినప్పుడు నాన్న నాకెంతో సపోర్ట్‌గా ఉండేవారు. అమ్మలా నన్ను చేరదీసేవారు. 'గూండా' షూటింగ్ సమయంలో ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నాన్న అక్కడే ఉన్నారు. షూట్ పూర్తికాగానే నాపై కోప్పడ్డారు. 'ఎందుకు ఇలాంటివి అన్నీ చేస్తుంటావ్' అని కేకలు వేశారు. మరేం ఫర్వాలేదని నేను నచ్చజెప్పినప్పటికీ.. 'రేపు నీకొక కొడుకు పుట్టి.. వాడు ఇలాంటివి చేస్తుంటే నా భయం ఏమిటో నీకు తెలుస్తుంది' అనేవారు. 'మగధీర' షూట్‌లో గుర్రంపై నుంచి చరణ్ పడిపోయాడు అని విన్నప్పుడు.. ఆ రోజుల్లో నాన్న నా విషయంలో ఏవిధంగా ఫీలయ్యారో మొదటిసారి నాకు చరణ్ విషయంలో అలాంటి కంగారు వచ్చింది. ఆ సినిమా చిత్రీకరణ సమయంలో పీటర్ హెయిన్స్ ఒక స్టంట్ చేస్తూ కిందపడిపోతే ఏడెనిమిది నెలల పాటు ఆస్పత్రిలోనే ఉన్నాడు. చరణ్‌కు ఏమవుతుందోనని నేనెంతో భయపడ్డాను. తన సినీ జీవితంలో ఎందరో హీరోయిన్ల కారణంగా తన పాత్రలకు ప్రతిభ వచ్చిందన్నారు. వారికి తాను కృతజ్ఞుడనని, వారికి ప్రత్యేకంగా విమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## జనగణనతో తేలనున్న అసలు జనాభా

న్యూఢిల్లీ: మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే దేశంలో జనాభా సంఖ్య తేలనుంది. అందులో స్త్రీపురుష జనాభా వివరాలు వస్తాయి. దీని ఆధారంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతోపాటే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందని రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది.అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయోజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్దతిలో సాగడం మంచిపద్దతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటిసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీలకే గ్రామాల అభివృద్ది బాధ్యతను చట్టబద్దంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినయోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ది చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందు లో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. వీటిపై స్పష్ట రావాల్సి ఉంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వీటిపై చర్చకు బిజెపి సిద్దంగా ఉందా లేదా అన్నది ముఖ్యం.

# ఏసీపీపై బెంగళూరు పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన దళిత నేతలు

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు పోలీసు కమిషనర్ పరదిలోని విజయనగర ఏసీపీ చందన్ కుమార్ పై బెంగళూరు పోలీసు కమిషనర్ దయానంద్ కు దళిత నాయకులు ఫిర్యాదు చేశారు. దళిత నాయకులు మాట్లాడుతూ విజయనగర సబ్ డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ చందన్ కుమార్ దుర్వినియోగం పాల్పడుతున్నాడని తెలిపారు. దళిత నాయకులపై ఏసీపీ చందన్ కుమార్ దురుసుగా ప్రవర్తించిన తీరుపై టీవీ మీడియా, సోషల్ మీడియాలో పలు విమర్శలు, అభ్యంతరాలు రావడం ముందె గమనించాం. అయినా మేం గుడ్డిగా నమ్మలేదు. మేము దళిత నాయకులు కలిసి గురువారం రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు మేము మా సంఘ నాయకులతో కలిసి ఒక విషయం చర్చించడానికి ఎసిపి చందన్ కుమార్ కార్యాలయానికి వెళ్ళాము. ఏసిపి చందన్ కుమార్ మమ్మల్ని చూసి వాళ్ళ ఎవరు, "ఎవరు నువ్వు? ఎందుకు వచ్చావు? వెళ్ళు! వెళ్ళు!" అని మమ్మల్ని పెద్ద గొంతుతో తిట్టి మరీ దురుసుగా ఆఫీసు నుంచి పంపించేశారు. ఓ అరగంట తర్వాత మళ్లీ మేము ఆయన ఆఫీస్‌కి వెళ్లి "సార్, మేము మీకు ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి" అని నచ్చజెప్పే ప్రయత్నం చేసాము, కానీ అతను మా మాటలు వినడానికి అనుమతించలేదు. "సార్, మీరు మా మాట అస్సలు వినడం లేదు, దయచేసి మా మాట వినండి.



మీరు వినడానికి సిద్ధంగా లేకుంటే మాకు చెప్పండి మరియు మేము బయలుదేరాము." ఆ విషయం చెప్పగానే చందన్ కుమార్ "లేచి వెళ్ళు!" అని దురుసుగా ప్రవర్తించాడని అన్నారు. ప్రజల ఫిర్యాదులు వినేందుకు ప్రజాసేవ చేసేందుకు వచ్చిన అధికారి పోలీసు రూపంలో గూండాలా వ్యవహరించడం పోలీసు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం లేదు. ఏసీపీ చందన్ కుమార్ పై మొదటి నుంచి విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఆయన తీరుపై చాలా మంది ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఏసీపీ చందన్ కుమార్ ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నాడు, ఎవరి సాయంతో ప్రజలపై దర్పం చూపిస్తున్నాడో మిస్టరీగా మారింది. దీని గురించి ఎసిపి చందన్ కుమార్ పై విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ దయానంద్ ను కలిసిన దళిత నాయకులు మూల నివాసి అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మునిమారప్ప, కర్ణాటక సామరస్య కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నల్లి కృష్ణప్ప, గంగన్న, జై భీమ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలలో పాల్గొన్న మేయర్, కలెక్టర్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాలన్ శనివారం జిల్లా సంక్షేమ అధికారి రాజమణి అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మేయర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి చెందడమే కాకుండా పిల్లలను కిశోర బాలికలను కూడా ముందుకెళ్లేలా కార్యక్రమంలో చేపట్టాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో లక్ష మంది మహిళలతో పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం నిర్వహించి, మహిళలకు కానుకగా కొన్ని పథకాలు స్వీకారం చుట్టడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చెప్పడం జరిగిందని అందులో భాగంగానే బస్సు సిలిండరు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహిళలకు ఇండ్లు నిర్మించుకొనుటకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మాజీ ప్రధాని ఉక్కుమనిషి ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని మహిళా శక్తి పథకాన్ని శ్రీకారం చుట్టి మహిళలను కోటీశ్వరులుగా చేయడమమే లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. 600 ఆర్టిసి బస్సుల్లో 150 ఆర్టిసి బస్సులను మహిళ సంఘాలకు నిర్వహణకు అప్పజెప్పడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మానవునిగా ఆలోచిస్తే మహిళా పురుష లింగ అసమానత్వం ఉండదని, మహిళల పట్ల సభ్య ప్రవర్తన జరగదని కలెక్టర్ అన్నారు. భారత రాజ్యాంగంలో లింగ సమానత్వాన్ని ప్రాథమిక విధిగా చేర్చి తీసుకొని పలు చట్టాలు రూపొందించారన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. వరంగల్ జిల్లాలో మంచి పర్యావరణ ఉందని, మంత్రివర్యులు, ఎక్కువమంది ప్రజాప్రతినిధులు మహిళలు ఉన్నారని, వరంగల్ జిల్లాలో 60 శాతంకు పైగా మంది ఉద్యోగులున్నారన్నారు. సానుకూలతను పెంచుతూ ప్రతికూలతను తగ్గిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడు అందిస్తూ ముందుకెళ్లాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ సంవత్సర మహిళ దినోత్సవ అంశమైన ఎక్సెలరేట్ యాక్షన్ టు వర్డ్స్ వుమెన్ అండ్ యాంగ్ చిల్డ్రన్ టమహిళలు, చిన్న పిల్లలపై చర్యను వేగవంతం చేయండి)ను దృష్టిలో ఉంచుకుని సమాజం, ప్రతి వ్యక్తి యొక్క శ్రేయస్సు కోసం మనం మనల్ని మనం అంకితం చేసుకుందామని కలెక్టర్ పిలువునిచ్చారు. పిల్లలకు విద్యాపరంగా ఉన్నతమైన విద్య అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ఆరోగ్యపరంగా మహిళలతోపాటు గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహార అందించి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. జిల్లాలో మహిళా అధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో వెళుతుందన్నారు. సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలతో సృష్టి మనుగడ సాధ్యమవుతుందని వారిపై వివక్షత లేకుండా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు షాలువలతో సత్కరించి ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన మహిళలకు జ్ఞాపికాలు, ప్రశంసా పత్రాలు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు అందించారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్వాడిలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు మేయర్, జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు అధికారులు కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వసుధ, సిడిపిఓలు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై మేయర్, కలెక్టర్, అదనపు కలెక్టర్లు అధికారులు తదితరులు సంతకాలు చేశారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**

**బాలింతలకు,రోగులకు, ఆశ వర్కర్లకు పండ్ల పంపిణీ**

**హన్మకొండ జిల్లా (పరకాల) జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా ఆడబిడ్డలకు శు భాకాంక్షలు తెలుపుతూ పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు,ఆశా వర్కర్లకు పండ్లు పంపిణీ చేసారు. అనంతరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ మన తెలంగాణ గడ్డమీద ఎందరో మహిళామణులు రాణి రుద్రమదేవి,చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం వంటి హేమాహేమీలు నడిచిన నేల ఇది అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా 17 రకాల వ్యాపారాలను గుర్తించి మహిళల సంఘాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం




ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,గృహ లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, దేశవ్యాప్తంగా గ్యాస్ ధర 1200 ఉంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తుందని అన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు పెట్రోల్ బంకులను,ఆర్టీసీ బస్సులను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలందరికీ సోదరుడిగా అండగా ఉంటూ ప్రజాపాలన అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మచ్చ రాజేష్, ప్రధాన ప్రధానకార్యదర్శులు అల్లం శ్రీరామ్, కె.శ్రావణ్, కె.రాజు, పరకాల మండల అధ్యక్షుడు దొమ్మటి కృష్ణకాంత్, నడికుడా మండల అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, మండల ఉపాధ్యక్షులు సిలువేరు రాఘవ,దొగ్గేల వినయ్, ప్రధానకార్యదర్శి, కార్యదర్శి సిలువేరు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మచ్చ సుమన్,బొచ్చు జెమిని,మర్రి క్రాంతి,మంద వెంకటేష్,గాజుల నాగరాజు, సిలువేరు భాను, సాయి తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem

# జటాధరలో సోనాక్షి సిన్హా



తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అలరించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.

# ఆ విషయంలో ఆలియాభట్ చాలా బెటర్

సినిమా ఎలా ఉన్నా.. సక్సెస్ అని చెప్పుకునే రోజులు లేవిప్పుడు. సినిమా ఫలితాన్ని నటీనటులు ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. రిలీజ్ అయిన వెంటనే వాళ్లకి రిజల్ట్ తెలిసినా బిజినెస్ పరంగా ఏవో లావాదేవీలు ఉంటాయి కాబట్టి అప్పటికైతే సైలెంట్‌గా ఉంటున్నారు. కానీ తర్వాత తర్వాత మాత్రం ఓపెన్ అయిపోతున్నారు... జిగ్రాలో ఆలియా అద్భుతంగా నటించారు. తను ఆల్ఫా లేడీ అంటూ ఈ మధ్య ఆలియా భట్‌ని తెగ పొగిడేశారు సమంత. నటన పరంగా సమంత మాత్రమే కాదు.. చాలా మంది కాంప్లిమెంట్లు ఇచ్చేశారు ఆలియాకు. కానీ, సినిమా రిజల్ట్ అనుకున్నట్టే వచ్చిందా అంటే నో.. దీని గురించి రీసెంట్‌గా మాట్లాడారు ఆలియా. జిగ్రా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పారు ఆలియా. దర్శకుడు వాసన్ బాలా ఎంతో కష్టపడి తీసినా, ఫలితం వేరేగా వచ్చింది.. అలాగని నిరాశపడిపోయి కూర్చోలేం కదా.. అన్నది ఆలియా చెబుతున్న మాట. అంతే కాదు.. తనకు నటనంటే ఇష్టమని, సినిమా అంటే ప్రాణమని.. అందుకే జయాపజయాలకు అతీతంగా సినిమాలు నిర్మిస్తున్నాననీ అంటున్నారు ఆల్ఫా లేడీ. ప్రస్తుతం ఆల్ఫాలో నటిస్తున్నారు ఆలియా. జయాపజయాలు ఆమెను ఏమాత్రం ప్రభావితం చేయవట. హిట్ వచ్చిందని ఖుషీ అవ్వడం, ఫ్లాప్ వచ్చిందని కుంగిపోవడం తనకు తెలియదంటారు ఈ లేడీ. ఓటమి ఎదురైనప్పుడు బాధ కచ్చితంగా ఉంటుందని, అయితే దాన్నుంచి చాలా త్వరగా బయటపడతాననీ, ఎవరైనా సరే దీన్ని ప్రాక్టీస్ చేయాలని సలహా ఇస్తున్నారు మిసెస్ రణ్‌బీర్ కపూర్ గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త స్పీడు తగ్గించారు ఆలియా. వేగంగా వెళ్లి ఫ్లాప్‌లు తెచ్చుకోవడం కన్నా, ఆచి తూచి అడుగులు వేసి మంచి సినిమాలు చేయాలని ఇలా ప్లాన్ చేసుకున్నారా? అనే టాక్ బాలీవుడ్‌లో బాగానే వినిపిస్తోంది.



# ఆ బాధ ఇప్పటికీ ఉంది : చిరంజీవి

నేడు మహిళ దినోత్సవం సందర్భంగా మెగా ఫ్యామిలీ అంతా ఒక్కదగ్గరే చేరింది. మెగా వుమెన్స్ పేరుతో ఒక ఇంటర్వ్యూలో విడుదల కాగా.. ఈ ఇంటర్వ్యూలో మెగాస్టార్ చిరంజీవితో పాటు అతడి అమ్మ అంజనాదేవి తమ్ముడు నాగబాబు, చెల్లెల్లు పాల్గొన్నారు. ఇందులో మెగా కుంటుంబంకి సంబంధించిన ఎన్నో విషయాలను చిరుతో పాటు అంజనాదేవి తదితరులు పంచుకున్నారు. అయితే ఈ ఇంటర్వ్యూలో చిరు మాట్లాడుతూ.. తన చెల్లి చనిపోయిన క్షణం ఇప్పటికీ గుర్తుకువస్తుందంటూ ఎమోషనల్ అయ్యాడు. అమ్మకు మేము ఐదుగురు సంతానం. అయితే మరో ముగ్గురు తోబుట్టువులు నా చిన్నతనంలోనే చనిపోయారు. నాన్న ఉద్యోగంలో బిజీగా ఉన్న సమయంలో అమ్మనే ఇంట్లో అన్ని పనులు చూసుకోవడంతో పాటు గృహిణిగా అన్ని బాధ్యతలు తన మీదే ఉండేవి. దీంతో చిన్ననాటి నుంచి తనకు సాయం చేసేవాడిని. అయితే నేను ఆరో తరగతి చదువుతున్న సమయంలో నాకు రమ అనే సోదరి ఉండేది. ఒకసారి సడన్‌గా జబ్బుపడింది. దీంతో నేను అమ్మ కలిసి తనను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాం. నాన్నకి ఈ విషయం తెలియదు. ఆసుపత్రిలో ఉండగానే రమ కన్నుమూసింది. దీంతో తనను చేతుల్లో ఎత్తుకుని ఇంటికి తీసుకెళ్లాను. ఇంటి చుట్టుపక్కల ఉన్నవారు సాయం చేయడంతో రమ అంతక్రియలు పూర్తి చేశాం. అయితే ఈ విషయం నాన్నకి తర్వాత తెలిసింది. తాను వచ్చేవరకు అంతా అయిపోయింది. కానీ ఆ క్షణాలు నాకు ఇప్పటికీ కూడా గుర్తున్నాయి వాటికి తలచుకున్నప్పుడల్లా ఎమోషనల్ అవుతుంటా అంటూ చిరు చెప్పుకోచ్చాడు.



# ఫుల్‌టైమ్ టాలీవుడ్‌కి కేటాయిస్తున్న జాన్వీకపూర్

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏక్‌ధమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్స్ట్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ – అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.

## సినిమాలకు రాకపోయి ఉంటే.. రాజకీయాల్లోకి వచ్చేవాడిని : కిరణ్ అబ్బవరం

తాను నటుడిని కాకపోయి ఉంటే పాలిటిక్స్‌లోకి వెళ్లేవాడినని తెలిపాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. 'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ ధిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌కి సంబంధించి వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నాడు కిరణ్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా తన జీవితంలోని ఆసక్తికర విషయాలను కూడా కిరణ్ తాజాగా పంచుకున్నాడు. సినిమాలకు రాకముందు జీవితంలో ఏదోకటి పెద్దగా సాధించాలనే కోరిక ఎప్పుడు ఉండేది. అందులో భాగంగానే హీరో అవ్వాలి అనుకున్నాను. అయితే నాకు రాజకీయాలు అంటే చాలా ఇష్టం. రాయాలసీమకి చెందిన వ్యక్తిగా రాజకీయాలను చిన్ననాటి నుంచి దగ్గరిగా చూశాను. ఒకవేళ నేను సినిమా హీరో కాకపోయి ఉంటే ఖచ్చితంగా రాజకీయాల్లోకి వెళ్లేవాడిని. మంచి చెడుని పక్కనపెట్టి ప్రజలతో కలవడం నాకు ఇష్టం. దాని వల్లనే నాకు రాజకీయాలపై ఆసక్తి పెరిగింది. అలాగే భవిష్యత్తులో నేను వ్యాపార రంగంలో కూడా అడుగు పెట్టాలని ప్లాన్ చేస్తున్నాను. ప్రత్యేకంగా, రాయలసీమ స్టైల్‌లోని ఆహారాన్ని అందరికీ అందించాలని కోరుకుంటున్నా. దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పుడు చేస్తున్నాను, త్వరలోనే దాన్ని ప్రకటించనున్నాను అని కిరణ్ అబ్బవరం తెలిపారు.

# నటి రన్యారావు శరీరంపై గాయాలు

బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టైన నటి రన్యారావు వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. ప్రస్తుతం రన్యా రావు డీఆర్ఐ కస్టడీలో ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు ఆమెను విచారిస్తున్నారు. ఈ క్రమంలో నటికి సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కళ్ళు వాచి, ముఖంపై గాయాలతో ఫొటో వైరల్‌గా మారింది. దీంతో కస్టడీలో ఆమెపై అధికారులు దాడి చేసి ఉంటారని చర్చ జరుగుతోంది. దీనిపై మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ (%ఖుతీఅఞ్ఝు ఔశీఎవఅ జశీఎఎఱంంఱశీఅ%) శుక్రవారం నటి వైరల్ చిత్రంపై స్పందించింది. ఈ అంశంపై ఎవరైనా అధికారికంగా ఫిర్యాదు దాఖలు చేస్తే విచారణ చేపట్టనున్నట్లు పేర్కొంది. లేదంటే దర్యాప్తు నిర్వహించడానికి కమిషన్‌కు అధికారం లేదని పేర్కొంది. 'నటి ఒంటిపై గాయాల విషయంలో ఎవరైనా మాకు ఫిర్యాదు చేయాలి. లేదంటే మహిళా కమిషన్ దర్యాప్తు నిర్వహించడానికి అధికారం లేదు' అని కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి చౌదరి అన్నారు. అయితే, నటి ఒంటిపై గాయాల అంశంపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ స్పందించింది. ఆమె శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. అయితే దుబాయ్‌కి వెళ్లడానికి చాలాకాలం ముందే తనకు ఈ గాయాలు అయ్యాయని నటి తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో అవసరమైన వైద్య సాయం అందించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించినట్లు చెప్పారు. రన్యా రావు దుబాయ్ నుంచి రూ.14 కోట్లకు పైగా విలువైన బంగారం స్మగ్లింగ్ చేస్తూ బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెను అరెస్ట్ చేసిన అనంతరం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఎస్) అధికారులు లావెల్లె రోడ్‌లోని ఆమె ఇంటిలో సోదాలు నిర్వహించగా రూ.2.06 కోట్ల విలువైన బంగారు నగలు, రూ.2.67 కోట్ల నగదు పట్టుబడ్డాయి. దీంతో పట్టుబడిన మొత్తం నగదు, బంగారం విలువ 17.29 కోట్లుగా అధికారులు నిర్ధారించారు. విచారణలో భాగంగా రన్యారావు కీలక



విషయాలు వెల్లడించింది. తాను దుబాయ్ నుంచి 17 బంగారు కడ్డీలను తీసుకుని వచ్చినట్లు ఆమె రెవెన్యూ అధికారులకు తెలిపింది. తాను దుబాయే కాక మధ్య ప్రాచ్య, యూరప్, అమెరికా, సౌదీ అరేబియా దేశాలు పర్యటించినట్లు తెలిపింది. ఈ ప్రయాణాల కారణంగా ప్రస్తుతం అలసిపోయానని, తనకు కొంత విశ్రాంతి కావాలని ఆమె కోరింది. తన తండ్రి కేఎస్ హెగ్డేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారి అని, తన భర్త జతీన్ హుక్కేరి ఆర్కిటెక్ట్ అని వివరించింది. తన విచారణ అంతా సక్రమంగానే సాగుతున్నదని, ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగానే తాను ఈ ప్రకటన ఇస్తున్నానని తెలిపింది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM